తీన్మార్
తెలుగు దినపత్రిక

## పని హక్కుకు కొత్త ఊపిరి పోస్తారా?

పనిహక్కును మరింతగా పటిష్ఠం చేయవలసిన అవసరం లేదూ? జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (నరెగా) లబ్ధిదారులు దేశవ్యాప్తంగా 30 కోట్ల మంది ఉన్నారు. 2023–24 ఆర్థిక సంవత్సర కేంద్ర బడ్జెట్ వారికి ఒక జీవన్మరణ సమస్య అయ్యే అవకాశమున్నది.పని ప్రదేశంలో కార్మికుల హాజరు కోసం కేంద్రం తీసుకువచ్చిన 'నేషనల్ మానిటరింగ్ మొబైల్ అప్లికేషన్' (ఎన్ఎంఎంఎస్) పద్ధతి, కార్మికుల ఆధార్ అథెంటికేషన్ లాంటి మార్పులు ఇప్పటికే గ్రామీణ పేదలను పెద్ద ఎత్తున ఉపాధి హామీకి దూరం చేస్తున్నాయి. కొత్త బడ్జెట్‌లో ఈ పథకానికి కేటాయింపులు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం భవిష్యత్తుపై కేంద్ర ప్రభుత్వ ధోరణిని సూచించబోతున్నాయి. అసలు విషయంలోకి వెళ్లే ముందు మన దేశంలో 'పని హక్కు' అనే భావన, పని హక్కు కల్పిస్తామన్న వాగ్దానంతో ముందుకొచ్చిన ఉపాధి హామీ చట్టం గురించి కొన్ని మౌలిక అంశాలను గుర్తుచేసుకుందాం.పనికి సంబంధించిన అన్ని వ్యవహారాలలో వివక్ష లేకుండా ఉండడం, బలవంతపు పని నిషేధం, న్యాయమైన, అనుకూలమైన పని పరిస్థితులు, ట్రేడ్ యూనియన్ సంబంధిత హక్కులు, న్యాయమైన వేతనాలు, సమాన పనికి సమాన వేతనం, సమాన విలువ కలిగిన పనికి సమాన వేతనం తదితర అంశాలు పని హక్కులో నిబిడీకృతంగా ఉన్నాయి. భారత రాజ్యాంగం 'పని హక్కు'ని ప్రాథమిక హక్కుగా గుర్తించలేదు. అయితే ఓల్గా టెల్లిస్ %డ% ఓర్స్ వర్సెస్ బాంబే మునిసిపల్ కార్పొరేషన్ %డ% అదర్స్ కేసులో పని హక్కును జీవించే హక్కులో అంతర్భాగమని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.పని హక్కుకు దేశ సర్వోన్నత న్యాయస్థానం ఆమోదం తెలుపటంతో ఆ హక్కును సంపూర్ణంగా సాకారం చేయాలనే డిమాండ్ వామపక్ష పార్టీలు, పౌరసమాజం నుంచి ఊపందుకున్నది. తాను అధికారంలోకి వస్తే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువస్తానని కాంగ్రెస్ పార్టీ 2004 ప్రారంభంలో వాగ్దానం చేసింది. 2004 సార్వత్రిక ఎన్నికల అనంతరం కాంగ్రెస్ సారథ్యంలో ఏర్పడిన నేతృత్వంలోని యూపీఏ కూటమి అధికారంలోకి వచ్చింది. డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలోని యూపీఏ ప్రభుత్వానికి విధాన నిర్ణయాలలో తోడ్పడేందుకై సోనియా గాంధీ చైర్ పర్సన్‌గా విశ్రాంత ఐఏఎస్ అధికారిణి అరుణా రాయ్, ప్రజా ఆర్థికవేత్తగా పేరుపడిన 'జీన్‌ద్రేజ్' తదితరులతో 'జాతీయ సలహా మండలి' ఏర్పడింది. 2004 ఆగస్టులో ఈ సలహామండలి కేంద్ర ప్రభుత్వానికి 'జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం' ముసాయిదాను నివేదించింది. అయితే మన్మోహన్ ప్రభుత్వం ఆ ముసాయిదాను యథాతథంగా కాకుండా అనేక మార్పులు చేర్పులతో ఆమోదించింది. దానికనుగుణంగా యూపీఏ ప్రభుత్వం 'జాతీయ గ్రామీణ ఉపాధి హామీ బిల్లు– 2004'ను 2004 డిసెంబర్ 21న పార్లమెంటులో ప్రవేశపెట్టింది. భాగస్వామ్య వామపక్ష పార్టీల ఒత్తిడితో ఆ బిల్లును గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘానికి నివేదించారు. కొన్ని సానుకూల మార్పులతో అంతిమంగా ఆ బిల్లును 2005 ఆగస్టు 23న లోక్‌సభలో ఆమోదించారు. దేశ వ్యాప్తంగా, బాగా వెనుకబడిన 300 జిల్లాలలో గ్రామీణ ఉపాధి హామీ పనులు 2006లో ప్రారంభమయ్యాయి. 2008 నాటికి ఆ చట్టం అమలు దేశంలోని అన్ని గ్రామీణ జిల్లాలకూ విస్తరించింది. 2009లో చట్టం పేరు మార్చి 'మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం'గా పునఃనామకరణం చేశారు. 'జాతీయగ్రామీణ ఉపాధి హామీ చట్టం–2005' ప్రకారం నమోదు చేసుకున్న గ్రామీణ కుటుంబాలకు సాలీనా కనీసం 100 రోజులు పని కల్పించాలి. వ్రాతపూర్వకంగా పని కోరుకున్న కార్మికులకు, దరఖాస్తు చేసుకున్న 15 రోజులలోగా పని కల్పించాలి. ఒకవేళ పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి చెల్లించాలి. ఈ విధంగా ఉపాధి కల్పిస్తామనే హామీ భారతదేశ దేశ పౌరులకు ప్రప్రథమంగా పరిమితంగానైనా లభించింది. అలానే పని పూర్తి చేసిన 15 రోజుల లోపు వేతనాలు చెల్లించాలి. లేని పక్షంలో ఆలస్యపు పరిహారం ఇవ్వాలి. స్త్రీ పురుషులకు సమాన వేతనాలు చెల్లించాలి పథకం క్రింద పనుల ఎంపిక నిర్ణయం స్థానికంగా గ్రామ సభలు తీసుకుంటాయి. ఇవన్నీ గ్రామణ ఉపాధి హామీ చట్టంలోని ప్రశంసనీయమైన సుగుణాలు. అయితే ఆ చట్టంలో కొన్ని పరిమితులు ఉన్నాయి. ఆ పరిమితుల వల్ల ఆ చట్టం పనిహక్కుకు ఐక్యరాజ్యసమితి ఇచ్చిన సమగ్ర నిర్వచన స్ఫూర్తిని అందుకోలేకపోయిందని అర్థమవుతుంది. చట్టాన్ని కేవలం గ్రామీణ ప్రాంత కుటుంబాలకే పరిమితం చేయడమే అందుకొక ఉదాహరణ. మరో ముఖ్యమైన విషయమేమిటంటే ఒక ఏడాదిలో కేవలం 100 రోజుల పనికి మాత్రమే హామీ ఇవ్వడం వలన పని హక్కు కల్పన పాక్షికమే అయింది. వేతనాలను నిర్ణయించడంలో కూడా ఉపాధి హామీ చట్టం ఐక్యరాజ్యసమితి 'పని హక్కు' స్ఫూర్తికి విరుద్ధంగా ఉంది. దేశంలో ఉపాధి హామీ వేతనాలు దేశ స్వాతంత్ర్యం అనంతరం సామాజిక మార్పు లక్ష్యంగా వచ్చిన 'కనీస వేతనాల చట్టం– 1948' కింద నోటిఫై అయిన వేతనాల కంటే కనీసం 30 నుంచి 40 శాతం తక్కువగా ఉన్నాయి. కనీస వేతనాల చట్ట ఉల్లంఘన భారత రాజ్యాంగం పౌరులకు వాగ్దానం చేసిన 'జీవించే హక్కును' నిరాకరించడమే కాదూ? పలు సందర్భాలలో కోర్టులు ఈ విషయాన్ని తప్పుపట్టినా కార్మికులకు న్యాయం జరగడం లేదు. ఇన్ని పరిమితుల మధ్య కూడా వ్యవసాయ వేతనాలు పెంపు, కులాల అంతరాల తగ్గింపు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతం, గ్రామాల్లో సుస్థిర వనరుల కల్పనలో ఉపాధి హామీ చట్టం కీలకపాత్ర పోషించింది. దళితుల, ఆదివాసీల భూముల అభివృద్ధి పనులు ఈ చట్టం అమలు వల్ల సాధ్యమయ్యాయని పలు పరిశోధనలు తెలియజేస్తున్నాయి. ఉపాధి హామీ పథకం దుర్భర దారిద్ర్యంలోకి జారిపోకుండా 32 శాతం మంది పేదలను ఆదుకున్నదని, 45 శాతం మహిళలు పేదరికం నుంచి బయట పడ్డారని 'నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎకనామిక్ రీసెర్చ్' సంస్థ నిర్ధారించింది. ప్రస్తుతం 'ఉపాధి హామీ చట్టం' ప్రపంచంలో అతి పెద్ద ఉపాధి కల్పన కార్యక్రమం అని ప్రపంచ బ్యాంకు అభివర్ణించింది. గ్రామీణ ఉపాధి హామీ చట్టంలోని లోపాలూ, పరిమితులు పక్కన పెడితే నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక పథకం ప్రకారం చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి పలు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ పథకం ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో అమలవుతుంది. దాదాపు 90శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తే 10శాతం నిధులు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుతుంది. సమస్యేమిటంటే కేంద్రం ఈ ఉపాధి కల్పన కార్యక్రమానికి అవసరమైన నిధులు కేటాయించడం లేదు. 2022–23 సంవత్సరానికి 2.4 లక్షల కోట్లు అవసరమయితే కేంద్రం కనీసం లక్ష కోట్లు కూడా కేటాయించలేదు.

# కాంగ్రెస్ లో చేరిన నేలపట్ల సర్పంచ్

**– 50 సీపీఎం కుటుంబాలు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో హస్తం గూటికి**



పాలేరు, నవంబర్ 08(తీన్మార్ న్యూస్): మండలంలోని నేలపట్ల గ్రామ సీపీఎం సర్పంచ్ రెంటాల ధనమ్మ ఆ పార్టీని వీడి కాంగ్రెస్ గూటికి చేరారు. ఆమెతోపాటు మాజీ ఎంపీటీసీ, వార్డు సభ్యుడు సహా 50కుటుంబాల వారికి బుధవారం కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి నేలపట్ల వెళ్లి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. రెండు పర్యాయాల బీఆర్ఎస్ పాలన నచ్చక శీనన్న వెంట నిలిచిన మీ అందరికీ అండగా ఉంటామని అభయమిచ్చారు. కాంగ్రెస్ లో చేరిన వారిలో మాజీ ఎంపిటిసి రెంటాల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ పాలకుర్తి వీరబాబు, వార్డు సభ్యుడు వార వీరభద్రం, నీటి సంఘం చైర్మన్ నూకల బాబు, తుడుం కోటయ్య, ప్రభాకర్ రావు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బజ్జూరి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ జూపల్లి గోపాలరావు, నాయకులు హఫీరుద్దీన్, జొన్నలగడ్డ రవి, రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మోహన్ రావు రాకతో ఆలేరు కాంగ్రెస్ పార్టీలో జోష్



ఆలేరు టౌన్, నవంబర్ 08(తీన్మార్ న్యూస్): తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఆకవరం మోహన్ రావు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన చేరికతో ఆలేరు అధికార బీఆర్ఎస్ పార్టీలో వణుకు మొదలైంది. బీఆర్ఎస్ పార్టీ తిరుగు లేకుండా రెండు దఫాలు ఆలేరు ఎమ్మెల్యేగా గెలుచుకుని మూడవసారి కూడా గెలుపు మాదే అన్న ధీమాతో ఉన్న అధికార బీఆర్ఎస్ కు మోహన్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆలేరు బీఆర్ఎస్ నేతలు ఒక్కసారిగా అవాక్కవుతున్నారు. వివిధ పార్టీలో గందరగోళం మొదలైంది. మోహన్ రావు రాజకీయ నేతనే కాదు, అపర చాణక్యుడు, బడా నేతలను సైతం తన దిక్కుకు మలుచుకునే మహానేత. అసలే ఉద్యమ కారులను బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పక్కకు పెట్టి పట్టించుకోవడం లేదన్న అపోహలు లేకపోలేదు. ఈ నేపథ్యంలో వాళ్ళందరినీ మోహన్ రావు తన వైపుకు మళ్లించుకుంటాడేమో అనీ అధికార బీఆర్ఎస్ లో చర్చా, ప్రతి చర్చలు మొదలయ్యాయి. ఏదీ ఏమైనా మార్పు మొదలైందనీ, కొత్త రాకీయానికి పురుడుపోయాడానికి ఆలేరులో జనం ఎదురు చూస్తున్నారని, మేధావుల స్పందనలు అక్కడక్కడా వినపడుతున్నాయి. గెలుపు ఎటువైపు చేరుతుందో చూడటానికి మరికొన్ని రోజులు ఉత్సాహంగా రాజకీయ వర్గాల వారే కాదు సామాన్యులు కూడా ఎదురుచూడక తప్పదు. మోహన్ రావు వెంట గాదె సోమిరెడ్డి, సందుల సురేష్, పులిగం యాదిరెడ్డి, మామిడాల అశోక్, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# ఆలోచించి..ఓటేయండి

**– కాంగ్రెస్ వస్తే కరెంటు కష్టాలు తప్పవు**
**– గ్రామ గ్రామాన సునీతకు ఘన స్వాగతం**
**– మీ ఆడబిడ్డగా ఆదరించండి, సునీత మహేందర్ రెడ్డి**








రాజాపేట, నవంబర్ 08(తీన్మార్ న్యూస్): ఆలోచించి ఓటేయాలని, ఆడబిడ్డగా తనను మరోసారి ఆదరిస్తే ఆలేర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం రాజపేట మండలంలోని రఘునాథపురం, చల్లూరు, బేగంపేట, రేణికుంట, నర్సాపురం, రాజాపేట గ్రామాలలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో నేడు తెలంగాణ శస్యశ్యామలంగా ఉందని, కెసిఆర్ ఆశీస్సులతో ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, కెసిఆర్ ప్రకటించిన మేనిఫెస్టో సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఉందని, నిరుపేదలైన మహిళలకు సౌభాగ్య లక్ష్మి కింద నెలకు 3 వేల రూపాయలు, 400 కే గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డు ఉన్న పేదలకు సన్న బియ్యం, 5 లక్షల బీమా సదుపాయం, రైతుబంధు 16 వేలకు పెంపు ద్వారా ప్రతి ఒక్కరికి లబ్ధి చెందుతుందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు వచ్చి మాయ మాటలు చెప్తారని వారి మాటలు నమ్మొద్దని 60 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ ఎటువంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ఒక్క రాష్ట్రం కర్ణాటకలో 5 గంటలకు కరెంటు కే దిక్కులేదు కానీ అక్కడి నాయకులు వచ్చి ఇక్కడ గొప్పలు చెబుతున్నారని, ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకు ఉచితంగా 24 గంటల కరెంటు అందిస్తున్నారని, రాజపేట మండలంలో ప్రతి గ్రామంలో కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి చేశామని గ్రామాల్లో రూపురేఖలే మారాయని అన్నారు. రాజపేటలో పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేస్తానని అన్నారు. అభివృద్ధి సంక్షేమంపథకాలు కొనసాగాలంటే మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. గ్రామాల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారు,భారీ ర్యాలీతో, డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు, ఆలేర్ మార్కెట్ చైర్మన్ జోతిప్రవీణ్, మండల పార్టీ అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ అర్కాల గాల్ రెడ్డి, చింతలపూరి వెంకట్రాంరెడ్డి, గొల్లపల్లి రాంరెడ్డి, ఎంపీపీ బాలమణి, పిఎసిఎస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, సందిలా భాస్కర్,పల్లె సంతోష్, కటికం స్వామి,గుంటి మధుసూదన్ రెడ్డి, దొంకెనా మహేందర్ గౌడ్, ఠాగూర్ ధర్మేందర్ సింగ్, రామిండ్ల నరేందర్, కనకయ్య,సట్టు తిరుమలేష్,ఎర్ర గోగుల జస్వంత్,బెడిద వీరేశం, గుర్రం నర్సిములు, రేగు సిద్ధులు, కొమ్ము పాండు, బిల్లకూరు రాజు, ఎర్ర గోగుల రాజు, గజ్జల రాజు, సిరిపంగ మహేష్, సురేష్ ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ సీనియర్, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాలేరు బరిలో రామాసహాయం మాధవి రెడ్డి

**– కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా పోటీకి సై....**
**– కార్యకర్తల ఒత్తిడి మేరకే పోటీలో అని ప్రకటన**
**– స్థానిక నాయకురాలిగా నాకే పాలేరు ప్రజల మద్దతు**



పాలేరు, నవంబర్ 08(తీన్మార్ న్యూస్): నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అభీష్టం మేరకే పోటీలో ఉంటునట్టు కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి రామాసహాయం మాధవి రెడ్డి తెలిపారు. కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో మాధవి రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసిన కుటుంబం మాది. అలాంటి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ విస్మరించి స్థానికేతరులకు పెద్ద పీట వేస్తానంటే ఒప్పుకునేది లేదు. అందుకే బుదవారం పాలేరు నుండి కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశాను అని తెలిపారు. కొంత మంది కలవాలని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. ప్రాణం పోయినా కాంగ్రెస్ పార్టీని విడేది లేదు. నిజమైన కాంగ్రెస్ కార్యకర్తల కోసం ఎంత కష్టాన్ని అయిన భరిస్తామని అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ లో నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారా, అద్దెకు వచ్చిన వారికే అందలం ఎక్కిస్తూ పార్టీని నమ్ముకొని ఉన్న వారు నిరాదరణకు గురి అయ్యారని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో ఎస్సి, ఎస్టీ, బీసీ కాంగ్రెస్ కార్యకర్తలు నాతోనే ఉన్నారు. రేపు వారి మద్దతుతోనే పాలేరు లో గెలవబోతున్నాను అన్నారు.గత నాలుగు ఏళ్లుగా ప్రజల మధ్యలో ఉన్నాను. కష్టంలో ఉన్న కార్యకర్తలకు అండగా నిలబడ్డాను. ఇక పై కూడా వారి మద్దతుతో ప్రజల మధ్యలో ఉంటాను అన్నారు.



స్థానిక నాయకురాలిగా సేవ్ పాలేరు సేవ్ కాంగ్రెస్ అనే నినాదం ఎత్తుకొని ప్రజల కోసం ప్రజల మధ్యకు వెళుతున్నాను అన్నారు.

# నేడు భారి ర్యాలితో నామినేషన్ చేయనున్న నాయిని



వరంగల్, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నాయిని రాజేందర్ రెడ్డి నేడు ఉదయం 9 గంటలకు హన్మకొండ వేయిస్తంభాల గుడి నుండి భారి ర్యాలితో బయలు దేరి ఆర్డిఓ ఆఫీస్ లో నామినేషన్ దరఖాస్తు చేయనున్నారు. నాయిని రాజేందర్ రెడ్డికి మద్దతుగా ఈ ర్యాలిలో ప్రజాసంఘాలు, విద్యార్థులు, ఉద్యమకారులు, నిరుద్యోగులు, కవులు కళాకారులు నగర ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని ఆశీర్వదించగలరని రాజేందర్ రెడ్డి కోరారు.

# అబ్బాపూర్ లో కాంగ్రెస్ గ్రామ ముఖ్య నాయకుల సమావేశం



**– సీతక్క ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ యూత్ నాయకులను ఎన్నిక విజయవంతం**


ములుగు, నవంబర్ 08(తీన్మార్ న్యూస్): బుధవారం ములుగు జిల్లా అబ్బాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ గ్రామ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాల్గొనడం జరిగింది. ధర్మానికి అధర్మానికి మధ్య జరుగుతున్న యుద్ధంలో ప్రజలంతా ధర్మం వైపు నిలబడే ములుగు ఆడబిడ్డనైనా తనను అత్యధిక మెజారిటీతో గెలిపుంచాలని కోరడమైనది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా సీతక్క హాజరు కావడం జరిగింది. సీతక్క ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ యూత్ నాయకులను ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులుగా అడప తరుణ్ ను మరియు ఉపాధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది.

# రేవంత్ రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



ఇబ్రహీంపట్నం, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆరుట్ల గ్రామ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి బృందం, ఇబ్రహీంపట్నం మాజీ జడ్పిటిసి సభ్యులు పొట్టి ఐలయ్య కురుమ, మాజీ సర్పంచ్ గిరీష్ గౌడ్, ఆదిభట్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు గౌని బాలరాజుగౌడ్, పవిత్ర నేతలు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేసారు.ఈ సందర్భంగా ఇటీవల పార్టీలో చేరిన కొంగర విష్ణువర్ధన్ రెడ్డి,పొట్టి ఐలయ్య కురుమ ని రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



**– బిఆర్ఎస్ యూత్ ఆర్గనైజేషన్ సెక్రటరీ జనరల్ ఆరె పాండు**

ఆలేరు టౌన్, నవంబర్ 08(తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ ఆర్గనైజేషన్ సెక్రటరీ జనరల్ ఆరె పాండు గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని రాఘవపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరె బాలరాజు గౌడ్, ఉప్పలి రాజు, కరికే మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లోకి కొనసాగుతున్న వలసల జోరు

- బీఆర్ఎస్ వీడి కాంగ్రెసులోకి పాముకుంట సర్పంచ్
- కుర్రారం నుండి చేరిక
- ఆహ్వానించిన బీర్ల ఐలయ్య





యాదగిరిగుట్ట, నవంబర్ 08(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలంలోని పాముకుంట గ్రామ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ చిందం నరసమ్మ, వార్డు సభ్యులు మరియు కుర్రారం గ్రామం నుండి మాజీ సర్పంచులు బూరుగు రమేష్, బాల్ద చంద్రయ్య, పాల సంఘం చైర్మన్ వెంటపర్తి రాజిరెడ్డి, బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఐలయ్య వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ హామీ పథకాలతో ఆకర్షితులై అనేకమంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వచ్చిన వెంటనే గ్యారెంటీ హామీలను అమలు చేస్తామని అన్నారు. భారీ మెజార్టీతో ఆలేరులో కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నెమిలేమహేందర్ గౌడ్, నాగిర్తి రాజిరెడ్డి,రంగా నరేష్, పాండు,వీరస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి సీతక్కను గెలిపించాలి

**న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి దయ్యాల సుధాకర్ యాదవ్ విజ్ఞప్తి**



ములుగు, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్)::ములుగు కాంగ్రెస్ అభ్యర్థి సీతక్కను గెలిపించాలని తెలంగాణ న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి దయ్యాల సుధాకర్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. వేలాదిమంది బలిదానాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో గత రాష్ట్రంలో అధికారం చేపట్టిన టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని తెలంగాణ న్యాయవాదుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయ్యాల సుధాకర్ యాదవ్ ఆరోపించారు. సీతక్క కార్యక్రమానికి అనంతరం పత్రికా ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా గత పది సంవత్సరాలుగా తెలంగాణలో ఉద్యోగ నియామకాలు చేపట్టకుండా లక్షలాదిమంది చదువుకున్న పిల్లల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిందని తెలిపారు. కొద్దిపాటి నోటిఫికేషన్లు ఇచ్చి పరీక్షలు రాసినటువంటి విద్యార్థుల మానసిక స్థార్యం దెబ్బ తినే విధంగా నోటిఫికేషన్లు రద్దు కావడం జరిగిందన్నారు. లక్ష కోట్లు ఖర్చుపెట్టినటువంటి కాలేశ్వరం సుందిళ్ల ప్రాజెక్టులు కృంగిపోయి లీకేజీలు జరిగి లక్ష కోట్లు గోదావరి పాలు రావడం జరిగిందని తెలిపారు. ఒక కుటుంబం మాత్రమే బాగు పడిందని సమాజంలోని ఏ వర్గ ప్రజలకు కూడా న్యాయం జరగలేదని తెలిపారు. అందువల్ల నిత్యం ప్రజల మధ్యలో ఉండి ప్రజల కష్టసుఖాలను పాలుపంచుకున్న సీతక్కను ములుగు ప్రజలు భారి మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు మోసం చేసినటువంటి టిఆర్ఎస్ పార్టీని ఓడించుటకు నిర్ణయించుకున్నారని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్ గౌడ్. ధరంసోత్ రామ్ సింగ్. పిల్లి కార్తీక్ దుగ్గి అచ్యుత్ కుమార్, గరిగ అరుణ్ కుమార్, చెరడుపాక అరుణ్, బొడ్డు కిరణ్ కుమార్ గౌడ్, మహమ్మద్ మోబిన్, పెండ్యాల అనిల్ కుమార్ దుబ్బ అనిల్ నాయకులు ప్రభాకర్ గౌడ్, రమేష్ పాల్గొన్నారు.

# ధర్మతండా నుంచి కాంగ్రెస్ లో చేరికలు

- పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో చేరిన గిరిజనులు



పాలేరు, నవంబర్ 08(తీన్మార్ న్యూస్): కూసుమంచి మండలం, ధర్మతండా గ్రామ పంచాయతీకి చెందిన కొందరు నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ గిరిజన సంఘం మండల కార్యదర్శి దరావత్ సురబీ నాయక్, వడ్తియా నాగేశ్వరరావు, జర్పుల రాజా పలు కుటుంబాలకు చెందిన వారు క్లస్టర్ ఇంచార్జ్ పెండ్ర అంజయ్య, కూసుమంచి ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, మాజీ సర్పంచ్ గుండా దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరగా మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోతు కళావతి, రామోజీ, సుమన్, సురేష్, నాగేశ్వరరావు, జర్పుల మదిన్, చందు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం అనుక్షణం పనిచేశా

- వనపర్తి జిల్లాను అభివృద్ధి లో అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యం
- అభివృద్ధిలో సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ ల తర్వాతి స్థానంలో వనపర్తి
- ఒక ప్రణాళిక ప్రకారం అన్ని రంగాల్లో ముందుంచా
- మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో పలువురు నాయకుల చేరికలు
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





వనపర్తి టౌన్, నవంబర్ 08(తీన్మార్ న్యూస్): ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి కోసం అనుక్షణం పనిచేశాను. వనపర్తి జిల్లాను అభివృద్ధి లో అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా శ్రమిస్తున్నానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. అభివృద్ధిలో సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ ల తర్వాతి స్థానంలో వనపర్తిని నిలిపానని, ఒక ప్రణాళిక ప్రకారం అన్ని రంగాల్లో ముందుంచానని, భవిష్యత్ లో వ్యవసాయిక జిల్లాలలో దేశంలోనే అగ్రస్థానంలో ఉంచుతానని అన్నారు. జరిగిన పనులు మీ కళ్ల ముందు ఉన్నాయని, ఆశీర్వదించి మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని నివాస గృహంలో కొత్త సూగూరు సర్పంచ్ జూదం వెంకటేష్ ఆధ్వర్యంలో 80 మంది గ్రామస్థులు, పెబ్బేరు మండల యూత్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో శాగాపూర్ గ్రామానికి చెందిన 200 మంది కాంగ్రెస్, బిజెపి నాయకులు, పెంచికల్ పాడు సర్పంచ్ గోవింద్ నాయుడు ఆధ్వర్యంలో 20 మంది కాంగ్రెస్ నాయకులు మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో వేరు వేరుగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ముందుగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి లో ఆమడ దూరంలో ఉన్న వనపర్తి ని, జిల్లాను చేసి ఉన్నత విద్యాసంస్థలు, లక్ష ఎకరాలకు పైగా సాగునీళ్లు తెచ్చానని తెలిపారు. జరిగిన ప్రతి పనిని ప్రజలు గమనిస్తున్నారు. అభివృద్ధి వైపు ప్రజలు ఎల్లప్పుడూ ఉంటారని ప్రగాఢ నమ్మకం విశ్వాసం ఉందని, చేసిన పనులు చూసి భారీ మెజారిటీ తో గెలిపించాలని మంత్రి కోరారు. కాంగ్రెస్ పాలన ఇంతకు ముందు చూశారు. దేశంలో బీజేపీ పాలన చూస్తున్నారు. తెలంగాణ అభ్యున్నతి కోసం పనిచేసే పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని అన్నారు. పాత కొత్త నాయకులు అందరు కలిసి పనిచేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

- వివిధ గ్రామాల నుంచి 100 మందికి పైగా చేరిన కార్యకర్తలు
- గులాబీ కండువాలతో స్వాగతం పలికిన మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





వనపర్తి టౌన్, నవంబర్ 08(తీన్మార్ న్యూస్): వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో శాఖాపూర్ వై, గ్రామం రామమ్మపేట గ్రామాలకు చెందిన 100 మంది వివిధ పార్టీల నాయకులు యువకులు బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ప్రతి ఒక్కరికి అండగా ఉంటాము. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ వనపర్తి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి-సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి బిఆర్ఎస్ పార్టీకి గెలుపునకు కృషి చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కార్యకర్తలకు నిర్దేశం చేశారు. బిఆర్ఎస్ లో చేరిన వారు జక్కుల రవి, జక్కుల ఆనంద్, మాసుం, సందే పాగా రమేష్ బాబు, సంద భాస్కర్, సంద, రాహుల్, రవి, సాగర్, సందూర్ కిరణ్, హరికాంత్, నజీర్, అనిల్, శంకర్, వేణు, రాఘవేంద్ర, ఎల్లస్వామి, మహేష్, గణేష్, రాకేష్ 100 మంది బిసి, యస్సీ వివిధ కులాలకు చెందిన యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

# ఐదేళ్ల అభివృద్ధి నచ్చితే ప్రేమతో ఆదరించండి

- తెలంగాణ ప్రజలందరూ మాకుటుంబ సభ్యులే
- మంచి పరిపాలన..రాష్ట్రంసుభిక్షంగా ఉంది
- ప్రతి ఇంటికి పింఛన్, సంక్షేమ పథకాలు, వైద్య రంగంలో విప్లమాత్మక మార్పులు
- క్రిస్టియన్ సోదరుల ఆత్మీయ సమ్మేళనం
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





వనపర్తి టౌన్, నవంబర్ 08(తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ సోదరుల ఆత్మీయ సమ్మేళనంలోని మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మా పాలన మాకు కావాలి, మేము అభివృద్ధి చేసుకుంటాం అని ఉమ్మడి రాష్ట్రంలో పాలకులు వ్యతిరేకించాం. తెలంగాణ ప్రజలందరూ మా కుటుంబ సభ్యులే, అవకాశం ఉన్న చోట అందరికి రాజకీయ అవకాశాలు కల్పిస్తున్నాం. మాట ఇస్తే అందుకు కట్టుబడి ఉంటా ప్రాణం పోయినా మాట తప్పను, గోడ మీద పిల్లులు పూటకో వేషం వేస్తారు వాళ్ల గురించి నేను మాట్లాడను. అభివృద్ధి చేస్తున్నాం భవిష్యత్తు లో మరింత అభివృద్ధి చేసే దిశలో మీరంతా భాగ్యస్వాములు కావాలి. అన్ని మతాల అభివృద్ధి కోరుకునేవాడే నిజమైన నాయకుడు. క్రైస్తవ సోదరుల కోరిక మేరకు సమాధుల స్థలం ఇచ్చాము. అవకాశం ఉన్న ప్రతి పనిని చేస్తున్నాం అని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవరండ్ పాస్టర్ ఐసక్, రెవ, కేటి.బెంజమేన్, ఆర్.ప్రభాకర్, ఆర్, శాస్త్రి, ఎన్.చెంద్రశేఖర్, జైవిఆర్. నాగభూషణం, పౌలు, రీజనల్ అథారిటీ సభ్యులు ఆవుల రమేష్, పార్టీ ప్రధాన కార్యదర్శులు, గంధం, పరంజ్యోతి, గంధం విజయ్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉవ్వెత్తున సాగుతున్న బీఎస్పీ ప్రచారం

- మేడి ప్రియదర్శిని విద్యావంతురాలు
- మేడి ప్రియదర్శిని కే మా ఓటు అంటున్న ప్రజలు







నకిరేకల్ ప్రతినిధి, నవంబర్ 08(తీన్మార్ న్యూస్): నియోజకవర్గంలో బీఎస్పీ పార్టీ ప్రచార కార్యక్రమంలో భాగంగా చిట్యాల మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజలు బీఎస్పీ అభ్యర్థి మేడి ప్రియదర్శిని ని సాదరంగా ఆహ్వానిస్తున్నారు. చిట్యాల మండలానికి గత ప్రభుత్వాలు చేసినటువంటి మోసాలను ప్రజలు ఆమె కు తెలియజేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల బతుకులు మారాలంటే బహుజన్ సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకే ఓటేస్తామని ఆయా గ్రామాల ప్రజలు హామీ ఇచ్చారు. ప్రచారంలో బాగంగా ప్రజలనుద్దేశించి మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందాలంటే, చిట్యాల మండలంలోని గ్రామాలు అభివృద్ధి జరగాలంటే మండలానికి కార్పొరేట్ స్థాయి పాఠశాల రావాలంటే మరియు అత్యాధునికమైన వైద్య సౌకర్యాలు కలిగిన హాస్పిటల్ రావాలంటే బహుజన్ సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రజలు గత పాలన మీద ప్రజలు విసుగు చెంది బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ పేదలంతా ప్రత్యామ్నాయ పార్టీగా బిఎస్పికి వైపు చిట్యాల మండలంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్,నియోజకవర్గ చేరికల కమిటీ కన్వీనర్ మునుగోటి సత్తయ్య, మండల అధ్యక్షులు జోగు శేఖర్, యోగి, కృష్ణ, మల్లేష్, మహేష్, బిఎస్పి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంబులెన్స్ వెళ్తూ మార్గమధ్యలో ప్రసవం

- తల్లి బిడ్డలు క్షేమం..
- డెలివరీ చేసిన ఈఎంటీ వీరమని,పైలెట్ శాంతి కుమార్



భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 08(తీన్మార్ న్యూస్): పురిటి నొప్పులతో బాధపడుతూ ఒక స్త్రీ అంబులెన్స్ లో ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గమధ్యంలో ప్రసవించారు. పోచంపల్లి మండలం దొతిగూడెం గ్రామానికి చెందిన సౌజన్యను పోచంపల్లి పిహెచ్సీ నుండి హైదరాబాద్ కోటి ఆసుపత్రి కి 108 వాహనంలో తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో చాకచక్యంగా వ్యవహరించిన ఈఎంటీ వీరమని పైలెట్ శాంతి కుమార్ సహకారంతో పేషెంట్ కు నార్మల్ డెలివరీ చేశారు. దీంతో తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారు. అంబులెన్స్ లోనే నార్మల్ డెలివరీ చేయడం పట్ల బంధువులు, గ్రామస్తులు, వారిని అభినందించారు.

# బిఆర్ఎస్ లో భారీగా చేరికలు పార్టీ శ్రేణుల్లో పెరిగిన జోష్

- బీఆర్ఎస్ లో చేరిన జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు
- కాంగ్రెస్, సిపిఎం, టిడిపి ఇతర పార్టీలను వీడి గులాబీ గూటికి
- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ







ఇబ్రహీంపట్నం, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ పార్టీ నుండి చేరికలు భారీగా కొనసాగుతున్నాయి. మంచాల మండల సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రైతు సంఘ ఉపాధ్యక్షులు రావుల జంగయ్య, గౌర్ల కాపర్ల మాజీ మండల అధ్యక్షులు పొలమోని నరసింహ తో పాటు 50 మంది నాయకులు, కార్యకర్తలతో కలిసి మంచిరెడ్డి కిషన్ రెడ్డి నియోజకవర్గానికి చేసిన అభివృద్ధికి ఆకర్షితులై భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. అంబోత్ తాండ గ్రామం నుండి కాంగ్రెస్, ఇతర పార్టీలకు చెందిన180 మంది నాయకులు, కార్యకర్తలు మంచి రెడ్డి చేపట్టిన ఎంకేఆర్ ఫౌండేషన్ కి ఆకర్షితులై భారత రాష్ట్ర సమితి పార్టీలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో చేరారు. అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రం నుండి 100 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు సీనియర్ నాయకులు ధనుంజయ్, లష్కర్ గూడ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్డు సభ్యులు ఎండి హమీద్, శ్రీకాంత్, సీనియర్ నాయకులు ఎండి హుస్సేన్ తో పాటు 60 మంది, అనాజ్ పూర్ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 మంది నాయకులు, యువకులు రాష్ట్ర ముదిరాజ్ సంఘ యువజన సమైక్య ఉపాధ్యక్షుడు అంకుష్ ముదిరాజ్, శ్రావణ్ ముదిరాజ్, ఆగపల్లి గ్రామానికి చెందిన 40 మంది కాంగ్రెస్, ఇతర పార్టీలకు చెంది నాయకులు, కార్యకర్తలు, గుంతపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన 30 మంది నాయకులు, కార్యకర్తలు, మైనారిటి నాయకులు, పోచారం గ్రామం నుండి కాంగ్రెస్, టిడిపి పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు 25 మంది, దండుమైలారం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు 10 మంది భారత రాష్ట్ర సమితి పార్టీలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటీ) సమక్షంలో చేరారు. ఈ యొక్క కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేష్, మంచాల్ మండల ఎంపీపీ నర్మదా లచ్చిరాం, మంచాల మండల అధ్యక్షుడు చీరాల రమేష్, చిత్తాపూర్ గ్రామ సర్పంచ్ బొడ్డు నాగరాజు గౌడ్, తాళ్లపల్లి గూడా సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ సుకన్య, లష్కర్‌గూడ ఎంపీటీసీ సీక సాయి గౌడ్, శేఖర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఏర్పుల మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల పెద్దిరాజు, ప్రధాన కార్యదర్శి ఏర్పుల శ్రీను, గ్రామ ఉపసర్పంచ్ ఉబల రేణుక రవి, వార్డు సభ్యులు జిల్లామోని చంద్రయ్య,బి ఆర్ఎస్ సీనియర్ నేత రావుల కృష్ణ, పార్టీ నాయకులు ఏర్పుల కృష్ణ, శివరాల రాములు, ఏర్పుల శ్రీ కృష్ణ, సడీవెల యాదగిరి, యూత్ సభ్యులు జిల్లమోని శివకుమార్, ఏర్పుల ప్రసాద్, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సీతక్క నామినేషన్ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు



ములుగు,నవంబర్ 08(తీన్మార్ న్యూస్): తెలంగాణలో జరగబోవు ఎలక్షన్లలో ములుగు నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సీతక్క (ధనసరి అనసూయ) పోటీచేస్తున్న విషయం తెలిసిందే. కాగా సీతక్క బుధవారం నామినేష్ వేస్తున్న సందర్భంగా
జిల్లా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు మద్దతుగా భారీ ర్యాలీగా వచ్చారు. ములుగు కలెక్టర్ ఆఫీస్ లో నామినేషన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అబ్బాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, యూత్, ప్రజలు ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# నకిరేకల్ లో బిజెపికి భారీ షాక్

- పార్టీకి రాజీనామా చేసిన రాష్ట్ర నాయకులు చేపూరి రవీందర్, అనుచరులు
- మంత్రి కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిక
- కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి
- హాజరైన జిల్లా ముఖ్య నేతలు

నల్లగొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 08(తీన్మార్ న్యూస్): నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గంలో బిజెపి పార్టీకి భారీ షాక్ తగిలింది. నియోజకవర్గంలోని చిట్యాల మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు, బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ జెడ్పిటిసి, ప్రస్తుత ఒకటవ వార్డు కౌన్సిలర్ చేపూరి రవీందర్ అతనితో పాటు వందల మంది తన అనుచరులు బిజెపి పార్టీకి రాజీనామా చేసి











బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ చేరికలకు సంబంధించి జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి, నలగొండ జిల్లా జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, గీత కార్మిక స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మంత్రి కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్దుడు, నకిరేకల్ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ చెరుకు లింగాస్వామి, వార్డు సభ్యులు చేపూరి రాజు, సీనియర్ నాయకులు గోపగాని నరసింహ, మేడి రవీందర్, బరిసెట్టి సత్యనారాయణ, పబ్బు లింగస్వామి, పోకల రాములు, ఇమ్మడి విజయ్, పాకాల దినేష్, పొలిమేర రామ్ కుమార్, రావుల వెంకన్న, ఆగు సైదులు, శివరాత్రి కొండల్, గంజి తులసీదాస్, నరసింహ సైదులు, మాస నరేష్, మాస వేణు, శివకుమార్, మాస కృష్ణ, మాస శేఖర్, పిల్లి రవి, ఏరుకొండ సాయి, పవన్ మహేష్, నాగరాజు, రవి, నవీన్, తదితరులను బిఆర్ఎస్ పార్టీలోకి పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా గ్రంథాల చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, చకిలం అనిల్ కుమార్, చాడ కిషన్ రెడ్డి, చిట్యాల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, సీనియర్ నాయకులు గోధుమ గడ్డ జలంధర్ రెడ్డి, కర్నాటి ఉప్పల్ రెడ్డి, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, బైకాని నాగరాజు, రూపని దుర్గయ్య, మహంకాల మచ్చ గిరి, కూరాకుల విజయ్, దగ్గుల సైదులు, బోలుగురు సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# బడికి పోవాలంటే నడవాల్సిందే

- బస్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



పాలేరు, నవంబర్ 08(తీన్మార్ న్యూస్): ఆ ఊరు విద్యార్థులు చదువుకోవడానికి మండల కేంద్రానికి పోవాలంటే 3 కిలోమీటర్లు నడవాల్సిందే. కనీసం ఆ ఊరికి ఆటో సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఆ ఊరే కూసుమంచి మండలం, తురకగూడెం గ్రామం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, ఇంటర్మీడియేట్, డిగ్రీ చదువుల కోసం విద్యార్థుల మండల కేంద్రం కూసుమంచి కి వెళ్ళాలి. అయితే విద్యార్థుల్లో ఎక్కువగా చిన్న పిల్లలు ఉండడం పెద్ద బ్యాగ్ ను మోస్తూ నడవలేక ఉదయం, సాయంత్రం ఇబ్బందులు పడుతున్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ఇలా నడిచి వెళ్తుంటే ఎవరికి చెప్పుకోవాలో తెలియక మౌనంగా చూస్తూ ఉండిపోతున్నారు. వచ్చే పోయే దారిలో కోతుల బెడద ఉండడంతో విద్యార్థులు బిక్కు బిక్కుమంటూ రోడ్ పై బడికి వెళ్తున్నారు. ఇలాగే కొనసాగితే బడికి వెళ్ళే విద్యార్థులు బడి మానేసి ఇంటికే పరిమితం అయ్యే అవకాశం లేకపోలేదు. ఇకనైనా అధికారులు స్పందించి తురకగూడెం గ్రామ విద్యార్థుల కష్టాలు తీర్చాలని కోరుతున్నారు.

# జవహర్ నగర్ లో కాంగ్రెస్ జోరు

- వజ్రేష్ యాదవ్ భారీ ర్యాలీ
- జై కాంగ్రెస్ నినాదాలతో మారుమోగిన జవహర్ నగర్
- స్వచ్ఛందంగా తరలివచ్చిన వేలాది మంది జనం



జవహర్ నగర్, నవంబర్ 08(తీన్మార్ ప్రతినిధి): మున్సిపల్ కార్పొరేషన్ లో బుధవారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడంతో కాంగ్రెస్ లో ఫుల్ జోష్ నెలకొంది. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ భూ కబ్జాలు చేసే మంత్రి మల్లారెడ్డి మీ ఆస్తులు ఎలా పెంచుకున్నావ్ అని నిలదీశారు. కనీసం నియోజకవర్గానికి పేదల కోసం ఒక్క హాస్పిటల్ అయినా కట్టావా కనీసం పేద విద్యార్థుల కోసం ఒక్క డిగ్రీ కళాశాలైన కట్టావా అని నిలదీశారు. నేను ఎన్నికైన వెంటనే డంపింగ్ యార్డ్ సమస్యనుం తీరుస్తానని, పేదలకు ఐదువేల ఇండ్ల నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో మంత్రి మల్లారెడ్డికి ఈ కబ్జా కోరుకు తగిన బుద్ధి చెప్పాలని ఈ నియోజకవర్గ ప్రజలను వేడుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, కార్పొరేటర్ నిహారిక, కాంగ్రెస్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్, సీనియర్ నాయకులు కల్లేపల్లి సదానంద్, కాఇత రాజు, అనంతలక్ష్మి, మంజుల రజిత, కొత్తకొండ వేణు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో చేరికలు





వనపర్తి టౌన్, నవంబర్ 08(తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలోని 18 వవార్డుసత్యమ్మ శరవంద,నాయకుడు ప్రేమ్ కుమార్, నవకాంత్ లో ఆధ్వర్యంలో 40మంది యువకులు,గోపాల్ పేట మండలం కు చెందిన నాగరాజు, కర్రోళ్ల భాస్కర్ ఆధ్వర్యంలో 33 మంది యువకులు కాంగ్రెస్ పార్టీ నుండి బుధవారం రాత్రి జిల్లా కేంద్రంలోని మంత్రి నివాస గృహంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ముందుగా మంత్రి నిరంజన్ రెడ్డి వారికిపార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. యువకులు తమ తమ పనిని చేసుకుంటూ పార్టీకి అవసరం ఉన్నప్పుడు కార్య క్రమంలో పాల్గొన్నాలని మంత్రి నిరంజన్ రెడ్డి సూచించారు. బీఆర్ఎస్ శిక్షణ తరగతుల సభ్యులు కోళ్ల వెంకటేష్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలతో.. అంతంతే ప్రయోజనం



మంచిర్యాల : చిన్నారులకు సరైన పోషకాహారం అందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పలు పథకాలు అమలు చేస్తున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యతో పాటు గుడ్లు, పాలు, బాలామృతం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నాయి. ఇవన్నీ ఆశించిన స్థాయిలో ప్రయోజనాన్ని అందించడం లేదు. జిల్లాలో పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులు వేలాది మంది ఉన్నట్టు సర్వేలు పేర్కొంటున్నాయి. మంచిర్యాల, లక్షెట్టిపేట, చెన్నూరు, బెల్లంపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో ప్రధాన, మినీ కేంద్రాలు మొత్తంగా 969 నడుస్తున్నాయి. 6 నెలల నుంచి 6 ఏళ్లలోపు 40,297 మంది చిన్నారులు ఉన్నారు. పిల్లలకు గుడ్లు, బాలామృతం ఇతర పోషకాహార పదార్థాలు ఇంటికి అందిస్తుండగా 3 నుంచి 6 ఏళ్ల వయస్సు ఉన్న వారికి కేంద్రాల్లో పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కేంద్రాల నిర్వాహకులు లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో పౌష్టికాహార సరకులు అందించడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. 9546 మంది ఎత్తు, బరువు పోషకాహార లోపంతో బాధపడుతున్నట్టు గుర్తించారు. ఇందులో చెన్నూరు ఐసీడీఎస్ ప్రాజెక్టులో పోషకాహార లోపంతో తక్కువ, అతి తక్కువ ఎత్తు, బరువున్న చిన్నారులు 3147 మంది ఉన్నారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించడానికి ప్రతి నెలా రూ.కోట్లు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు ఉండడం లేదు. సర్వేలు, పరిశీలన పేరుతో అంగన్‌వాడీలు ఇంటింటా తిరుగుతుండగా ఈ సారి పోషణమాసోత్సవం నామమాత్రంగా సాగింది. అంగన్‌వాడీ కేంద్రాలకు సరైన పోషకాహారం పంపిణీ కావడం లేదు. చాలా చోట్ల తక్కువ పరిమాణం ఉన్న గుడ్లు సరఫరా అవుతున్నాయి. ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో గుత్తేదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ సమస్యలను పరిష్కరిస్తే పిల్లలో పోషకాహార లోపాన్ని నివారించవచ్చు. చిన్నారులు పోషకాహార లోపంతో బాధపడుతున్నట్టు తేలడంతో అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. గ్రోత్ మానిటరింగ్ వివరాల నమోదులో కేంద్రాల నిర్వాహకులు అధికారుల మెప్పు పొందేందుకు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఎలాంటి పరీక్షలు లేకుండానే విద్యార్థులు వివరాలు నమోదుచేస్తున్న విషయం బయటపడడంతో కలెక్టర్ స్పందించారు. ఇటీవల జిల్లాలోని ఐసీడీఎస్ అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించి పోషకాహార పంపిణీ, లోపాలతో బాధపడుతున్న చిన్నారుల ఆరోగ్యం మెరుగుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమీక్షించారు. క్షేత్రస్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో గ్రోత్ వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు.

# విద్యుత్‌కోతలపై రైతుల ఆగ్రహం



నిర్మల్, : తెలంగాణ ప్రత్యేకరాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్ అందజేస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ అప్పట్లో ప్రకటించారు. వ్యవసాయ అవసరాలకు విద్యుత్‌కోసం రైతన్న రోడ్డెక్కి ఆందోళనలు చేయాల్సిన పనిలేదని, రైతన్నకు అండగా నిలవడమే ప్రధాన లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని తెలంగాణ ప్రభుత్వం పదేపదే ప్రకటించింది. అన్నట్లుగానే ఇన్నాళ్లు విద్యుత్ సరఫరాలో ఇక్కట్లు లేకుండా ఎప్పటికప్పుడు పకడ్బందీ చర్యలు తీసుకుని ఇటు అధికారులు అటు ప్రభు త్వ పెద్దలు భేష్ అనిపించుకున్నారు. కానీ అసలు సమస్య అంతా మొద లైంది. జిల్లాలో వ్యవసాయ అవసరాలకు సరిపడావిద్యుత్ సరఫరా చేయడం లేదంటూ ఇటీవల కాలంలో అన్నదాతలు తరచుగా ఏదో ఒక చోట ఆందోళనకు దిగుతున్నారు. ఈ విషయమై జిల్లా విద్యుత్ శాఖ అధి కారులను కలిదిస్తే అదంతా రాజకీయకోణంలో జరుగుతున్న అంశంగా కొట్టిపారేస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో వాస్తవాలు వేరే ఉన్నాయని రైతులు ఇటు అధికారులు అటు అధికార బీఆర్ఎస్ పార్టీ నాయకులే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీంతోరానున్న రోజుల్లో ఈ సమస్య మరింత తీవ్రతరం కాకుండా చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. లేనిపక్షంలో రైతన్న ఆరుగాలం శ్రమించి పండించుకున్న పంటలు చివరిదశలో నీరందక ఎండిపోయే ప్రమాదం తలెత్తుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ప్రస్తుతం వ్యవసాయ అవసరాలకు సరిపడా విద్యుత్ సరఫరా కావడం లేదనే ఆరోపణలు జోరందుకున్నాయి. జిల్లాలో విద్యుత్ సరఫరా సైతం ఈ ఆరోపణకు బలం చేకూర్చే విధంగా ఉందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ అవసరాలకు ఉపయోగించే త్రీఫేస్ విద్యుత్ ఎప్పుడు ఉంటుందో..
ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితులు నెల కొన్నాయని రైతులు ఆందోళన చేస్తున్నారు. ఇటీవల కాలంలో ఖానాపూర్ నియోజకర్గంలోని పెంబి మండల కేంద్రంలో కొంత మంది రైతులు కోతలపై రోడ్డెక్కి ఆందోళన చేయడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఉదయం నుండి రాత్రి వరకు రోజుల్లో కేవలం 6 నుంచి 8 గంటలు మాత్రమే త్రీఫేస్ విద్యుత్ సరఫరా జరుగుతుందని రైతులు చెబుతున్నారు. ఇచ్చే కరెంటు కూడా అంతరాయం లేకుండా సరఫరా చేయడం లేదని కేవలం రెండు గంటలు మూడుగంటలు మాత్రమే ఇస్తూ అప్రకటిత విద్యుత్‌కోతలు విధిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# సిపిఎం అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

**- అత్యధిక మెజారిటీతో గెలిపించండి....సీపీఎం**

**- నియోజకవర్గ విస్తృత సమావేశంలో జూలకంటి రంగారెడ్డి పిలుపు**





నల్లగొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 08(తీన్మార్ న్యూస్): నిరంతరం ప్రజా సమస్యలపై పనిచేస్తూ పోరాటపటినగలిగిన నాయకుడు నలగొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మిర్యాలగూడ రోడ్డు లో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సిపిఎం నల్గొండ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో రాజకీయాలు ఒక వ్యాపార రంగంగా మారాయని పెట్టుబడి పెట్టి లాభాలు పొందాలని స్వభావంతో కొన్ని రాజకీయ పార్టీలు డబ్బు బలంతో ఎన్నికల్లో ప్రచారాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ధనిక రాష్ట్రం అయినప్పటికీ అప్పుల తెలంగాణగా మార్చారని ఆరోపించారు. నిరుద్యోగులకు ఎలాంటి ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా వేసిన నోటిఫికేషన్ కూడా లీకేజీలు ఇచ్చి రద్దు చేశారు నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేకపోయారని ఆరోపించారు. పేదలకు ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించ లేకపోయారని, ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న పేదలపై ధమనకాండ కొనసాగించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు గృహలక్ష్మి పథకాలు పేదలకు కలగానే మారిందని అన్నారు. ప్రజా సమస్యల పట్ల స్పష్టమైన అవగాహనతో రైతులు కార్మికులు మహిళలు మైనారిటీల హక్కుల కోసం నిరంతరం పనిచేస్తున్న ఎర్ర జెండా ముద్దుబిడ్డ ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

ప్రశ్నించే కమ్యూనిస్టులు అసెంబ్లీలో ఉండాలి ఎమ్మెల్సీ: అలుగుబెల్లి నర్సిరెడ్డి సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు పేదలకు అందే విధంగా జరగాలంటే శాసనసభలో కమ్యూనిస్టులు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. అందుకోసమే నల్లగొండలో సిపిఎం అభ్యర్థి గెలుపు కోసం ప్రజలందరూ ఆలోచించాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం అధ్యక్షతన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, పాలడుగు ప్రభావతి, పట్టణ కార్యదర్శి ఎండి సలీం, జిల్లా కమిటీ సభ్యులు దండంపల్లి సత్తయ్య, నన్నూరు వెంకటరమణారెడ్డి, పుచ్చకాయల నర్సిరెడ్డి, తుమ్మల పద్మ, కొండా అనురాధ, మండల కార్యదర్శిలు నలపరాజు సైదులు, మన్నెం బిక్షం, కందుల సైదులు, పుల్లెంల శ్రీకర్, కానుగు లింగస్వామి, ఎర్ర కన్నయ్య, కుంభం కృష్ణారెడ్డి కొండ వెంకన్న, దండెంపల్లి సరోజ, గుండాల నరేష్, ఎస్కె మహబూబ్ అలీ, భూపాల్, అంజయ్య, మైల యాదయ్య, పాకా లింగయ్య, అరుణ, మధుసూదన్ రెడ్డి, కాసర్ల గౌతమ్ రెడ్డి, ఇస్తారి, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కుంకుడుపాముల గ్రామం నుండి కాంగ్రెస్ లో చేరికలు



**- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన వేముల**

రామన్నపేట, నవంబర్ 08(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండలం పరిధిలోని కుంకుడుపాముల గ్రామానికి చెందిన పలువురు బిఅర్ఎస్ పార్టీకిరాజీనామా చేశారు. వీరందరూ కందగట్ల మాధవ రెడ్డి ఆధ్వర్యం లో 50 మంది వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అందరికీ వేముల వీరేశం పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

# ఆరోగ్యం క్షీణించి గీతా కార్మికుడు మృతి

**- మూడేళ్ల క్రితం తాడి చెట్టు మీద నుండి కింద పడిన కునూరు నర్సింహా గౌడ్**

**- అప్పటి నుండి ఇప్పటి వరకు మంచానికే పరిమితం**

**- కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా అధ్యక్షులు పరిటాల**





భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 08(తీన్మార్ న్యూస్): ఆరోగ్యం క్షీణించి గీతా కార్మికుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. జిల్లాలోని రామన్నపేట మండలం, సిరిపురం గ్రామానికి చెందిన కునూరు నర్సింహా గౌడ్ గత మూడు సంవత్సరాల క్రితం తాడి చెట్టు మీద నుండి కింద పడి చావును జయించారు. కానీ అప్పటి నుండి ఇప్పటి వరకు మంచానికే పరిమితం అయ్యారు.

మంచానికి పరిమితం అయిన నర్సింహా గౌడ్ ఆరోగ్యం రోజు రోజుకి క్షీణించి బుధవారం రోజు మరణించారు. విషయం తెలుసుకున్న సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం భువనగిరి జిల్లా అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్ నర్సింహా గౌడ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హరిబాబు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కునూరు సుధాకర్ గౌడ్, ఉపాధ్యక్షులు లగ్గొని యాదయ్య గౌడ్, కొండ శేఖర్ గౌడ్, బాలగొని కృష్ణ, గ్రామస్తులు కునూరు రమేష్ గౌడ్, కునూరు సుదర్శన్ గౌడ్, కునూరు నర్సింహా గౌడ్, దంతూరి నర్సింహా గౌడ్, రాములు గౌడ్, తదితర గౌడ సోదరులు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్య సేవలు

వడ్డేపల్లి : పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవ లను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పల్లె దవాఖానాలను ఏర్పాటు చేస్తోందని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం అన్నారు. మునిసిపాలిటీ కేంద్రమైన శాంతినగర్‌లో రూ.16 లక్షల వ్యయంతో నిర్మించిన పల్లె దవాఖానాను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన స్వయంగా ప్రజలకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ అలంపూర్ చౌరస్తాలో నిర్మిస్తున్న వంద పడకల ఆస్పత్రి పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తెస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పట్టణాలు, గ్రామాలు అభివృద్ధి చెందాయని తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ కరుణసూరి, ఎంపీపీ రంజితరాజు, టీడీపీ సీనియర్ నాయకులు పూర్ణచంద్రారావు, కౌన్సిలర్లు రవి, లలిత, ధనలక్ష్మి, ఆంజనేయులు, డాక్టర్ సోఫి యా, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రవిరెడ్డి పాల్గొన్నారు. పల్లె దవాఖానాల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. మండలంలోని అమరవాయి, కలుకుంట్ల గ్రామాల్లో ఏర్పాటు చేసిన పల్లె దవాఖానాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలు వైద్యం కోసం దూరప్రాంతాలకు వెళ్లకుండా, స్థానికంగానే వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిషన్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం




యాచారం, నవంబర్ 08(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజక వర్గం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా యాచారం మండలం నందివనపర్తి లో గడప గడపకు వెళ్లి కెసిఆర్ నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమాలు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత మంచి రెడ్డి కిషన్ రెడ్డి కి మద్దతుగా ప్రచారం చేస్తూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు రాబోయే రోజుల్లో అమలు చేయబోయే మానిఫెస్టో పథకాలను ప్రజలకు వివరించారు. మరో సారి కారు గుర్తుకు ఓటు వేసి కిషన్ రెడ్డి ని భారీ మెజారిటితో గెలిపించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ ఉదయ శ్రీ, ఉప్పసర్పంచ్ గోవర్ధనరెడ్డి, మాజి సర్పంచ్ రజిత రాజునాయక్, బిఎన్ఆర్ ట్రస్ట్ ఛైర్మెన్ శేఖర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పంది సుధాకర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తధితరులు పాల్గొన్నారు.

# పేదలకు అందుబాటులో న్యాయం

ఎదులాపురం, : లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా పేదలకు సైతం న్యాయం అందుబాటులోకి వచ్చిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్ సునీత అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కోర్టు ఆవరణలో బుధవారం నిర్వహించిన జాతీయ న్యాయ సేవా దినోత్సవ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. కోర్టుల్లో పేదలకు న్యాయం ఉండదన్న అపోహలను తొలగించి న్యాయ సహాయం ఎలా పొందాలో డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ నెల 12వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ముందుగా సఖీ, చైల్డ్‌లైన్ డీఎల్ఎస్ఏకు సంబంధించిన స్టాల్స్‌ను తిలకించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు మాధవికృష్ణ, సతీశ్ కుమార్, ప్రమీలజైన్, మంజుల, యశ్వంత్ సింగ్ చౌహాన్, అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నటరాజ్, డీఎల్ఎస్ఏ కార్యదర్శి క్షమాదేశ్ పాండే, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నగేశ్, పీపీ రమణారెడ్డి, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు. చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఉట్నూర్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి దుర్గారాణి అన్నారు. జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కోర్టు ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చట్టాలు, లోక్ అదాలత్ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉట్నూర్ సీఐ సైదారావ్, నార్నూర్ సీఐ ప్రేమ్‌కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాపురెడ్డి, న్యాయవాదులు శ్యాంలాల్ గుప్తా,




దీరజ్ గుప్తా, జగన్, గిరి, జైవంత్‌రావ్, వసంత్‌రావ్, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినులు చదువుతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని బోథ్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి బీ హుస్సేన్ సూచించారు. బోథ్‌లోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు, వైద్య శిబిరం నిర్వహించారు. సామాజిక అవేర్నెస్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి పంద్రం శంకర్, న్యాయవాదులు హరీశ్, బోథ్ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్ రవీంద్రప్రసాద్, సర్పంచ్ సురేందర్‌యాదవ్, డాక్టర్ శైలజ, ప్రధానోపాధ్యాయుడు బాలకృష్ణ పాల్గొన్నారు.

# భారీ ప్రజానీకంలో నామినేషన్ వేసిన నోముల దయానంద్ గౌడ్

ఇబ్రహీంపట్నం, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ అశేష జనవాహిని తో కలిసి భారీ ప్రజానికం, కాన్వాయ్ల తో బిజెపి శ్రేణుల మధ్య నామినేషన్ వేసారు. సుమారు అయిదు వేల మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, అబిమానులు అనుచరులతో కలిసి ఇంజాపూర్ లోని తన నివాసం నుండి భారీ ర్యాలీతో బయలుదేరి దారి పొడుగునా పేరు పేరునా నమస్కరించు కుంటూ, అభివాదం చేసుకుంటూ ముందుకుసాగారు. ఈ కార్యక్రమానికి అతిథులు గా కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే, మహారాష్ట్ర ఎమ్మెల్యే, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిజెపి ఎన్నికల ఇంచార్జ్ సందీప్ దుర్వే పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే మాట్లాడుతు కేంద్రం లో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం అని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వం లో దేశం అన్నీ రంగాల్లో పయనిస్తుంధన్నారు. బిజెపి కి మద్దత్తు ఇచ్చీ నోముల దయానంద్ గౌడ్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఆయన కోరారు. అనంతరమ్ దయానంద్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క ప్రజా సమస్యలపై ప్రజల మద్దతుగా ఉంటూ పోరాటం చేస్తానని అన్నారు. విద్యా, వైద్యం, ఉపాధి ఉండే విధంగా కృషి చేస్తానని, ప్రజల పక్షాన ఉంటానని, ఒకసారి కమలం పువ్వు గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు కుల సంఘాల







నేతలు, ప్రజా సంఘాల నేతలు, కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున యువత, తదితరులు పాల్గొన్నారు.

# మలివిడత దళితబంధు ఊసేదీ?

పెద్దపల్లి:దళితబంధు పథకం కింద రెండో విడత యూనిట్లు ఎప్పుడు మంజూరు చేస్తారో స్పష్టత కరవైంది. 2021 ఆగస్టులో 16న ఈ పథకాన్ని సీఎం కేసీఆర్ హుజురాబాద్‌లో ప్రారంభించారు. మొదట్లో ప్రతీ నియోజకవర్గానికి 100 యూనిట్లు మంజూరు చేశారు. ఈ లెక్కన జిల్లాలోని రామగుండం నియోజకవర్గానికి 100 యూనిట్లు, పెద్దపల్లి నియోజకవర్గానికి 100, మంథని నియోజకవర్గానికి 40, ధర్మారం మండలంలో 19, కలిపి మొత్తం 259 యూనిట్లను మంత్రి కొప్పుల చేతుల మీదుగా గతేడాది జులై 29న పంపిణీ చేశారు. జిల్లాలో 2011 జనాభా లెక్కల ప్రకారం 7.95 లక్షల జనాభా ఉంది. ఇందులో దళితుల జనాభా 18.85 శాతం అంటే 1,49,994 మంది ఉన్నారు. ప్రభుత్వం ఇటీవలే రెండో విడత కింద ప్రతీ నియోజకవర్గానికి 1,500 యూనిట్లు కేటాయిస్తామని ప్రకటించింది. ఆ తర్వాత మళ్లీ సవరణలు చేసి నియోజకవర్గానికి కేవలం 500 యూనిట్లు మాత్రమే పంపిణీ చేస్తామని ప్రకటించడంతో దళితులు ఎస్సీ కార్యాలయం, ప్రజాప్రతినిధుల క్యాంపు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. లబ్ధిదారుల ఎంపికలు పారదర్శకంగా జరగడం లేదని, అధికార ప్రజాప్రతినిధులకు చెందిన నేతలకు, నాయకులకు కేటాయిస్తున్నారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో పాటు వరంగల్ జిల్లా నుంచి కొందరు కోర్టును ఆశ్రయించి స్థానిక శాసనసభ్యులకు ఎంపిక అధికారాలు కాకుండా సంబంధిత ప్రభుత్వ అధికారులకు ఇచ్చి అర్హులైన దళితులకు పథకం కేటాయించాలని కేసు వేశారు. దీంతో ఈ స్టే కూడా నడుస్తుంది. యూనిట్ల ఎంపికకు ప్రభుత్వం కొన్ని విభాగాలను ఎంపిక చేసింది. వ్యవసాయం, తయారీ పరిశ్రమలు, చిల్లర, టోకు దుకాణాలు, రవాణా, సేవా, సరఫరా పశు సంవర్థక రంగాల్లో సెక్టార్లుగా విభజించి ఆయా రంగాల్లో యూనిట్లను అందించి




ఈ విభాగాధిపతులకే క్షేత్రస్థాయిలో పూర్తి పర్యవేక్షణ అధికారాలు కట్టబెట్టింది.లి ఒక్కో లబ్ధిదారుడికి ప్రభుత్వం రుణం లేని రూ.10 లక్షలు వారి బ్యాంకు ఖాతాకు మళ్లిస్తోంది. లబ్ధిదారుడికి ఏదైనా అనుకోని ప్రమాదం సంభవిస్తే నష్టపరిహారంగా రక్షణ నిధి కింద రూ.10 వేలు జమ చేసుకుని మిగిలిన రూ.9.90 లక్షలు వారి ఖాతాకు మళ్లిస్తున్నారు. 259యూనిట్ల కింద రూ.25.90 కోట్లు మంజూరు చేయగా,

రూ.25.90 లక్షలు రక్షణనిధి కింద జమ చేశారు. 75 ట్రాక్టర్లు, 60 కార్లు, 6 జేసీబీలు, 17 ఫొటో స్టూడియోలు, మిగిలిన 100 యూనిట్లలో సెంట్రింగ్ దుకాణాలు,టెంట్‌హౌస్‌లు, కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్లు, చెప్పుల దుకాణాలు, ఇతరత్రా యూనిట్లను లబ్ధిదారులకు అందించారు.జులై 29న తర్వాత 6 నెలలు దాటినా ఇప్పటి వరకు అదనంగా ఒక్కరికి పథకం కింద యూనిట్ పంపిణీ చేయలేదు. రెండో విడత పంపిణీకి సంబంధించి ఎలాంటి ప్రభుత్వ ఆదేశాలు రాలేదు. ప్రభుత్వం మరోమారు స్పష్టమైన ప్రకటన చేసే వరకు ఆశావాహులు ఎవరూ కార్యాలయానికి రావొద్దు. ఇప్పటికే 259 యూనిట్లు పంపిణీ చేయగా అవీ విజయవంతంగా నిర్వహించేలా పర్యవేక్షిస్తున్నాం.

# తగ్గనున్న రసాయన ఎరువుల వాడకం

## రైతులకు పెట్టుబడి ఖర్చులు ఆదా

పంటలకు పోషకాలు ఎంతో అవసరం. వాటిల్లో అతి ముఖ్యమైనది భాస్వరం. ఈ పోషకాన్ని పంటలకు అందించేందుకు రైతులు పాస్ఫరస్ ఉన్న రసాయన ఎరువులను అధికంగా వాడుతుంటారు. అయితే.. అందులో కొంత భాగాన్ని మాత్రమే మొక్కలు గ్రహిస్తుండగా.. ఎక్కువ శాతం భూమిలోనే పేరుకు పోయి నిల్వ ఉంటుంది. దీన్ని కరిగించి మొక్కలకు అందించేందుకు పాస్ఫరస్ సాయిలబులైజింగ్ బ్యాక్టీరియా (పీఎస్‌బీ) ఎంతగానో ఉపయోగపడుతుందని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. దీనివాడకంతో ఖర్చు తక్కువ.. దిగుబడి ఎక్కువగా ఉంటుందని, ఫలితంగా పెట్టుబడి ఖర్చు ఆదా అవుతుందని సూచిస్తున్నారు. భాస్కరం మొక్కల వేర్లు ధృడంగా వచ్చేందుకు, పంట చేలు ఏపుగా పెరిగేందుకు ఎంతగానో దోహదపడుతుంది. మొక్కలకు ఈ పోషకాన్ని అందించేందుకు రైతులు రసాయన ఎరువులను అధికంగా వాడుతున్నారు. అయితే.. కాంప్లెక్స్ రూపంలో వేసే భాస్వరంలో కొంత భాగం మాత్రమే మొక్కలు గ్రహిస్తాయి. ఎక్కువ భాగం భూమిలోనే నిల్వ ఉండి పై పొరను గట్టిపరుస్తుంది. దాంతో రైతులు ఆశించిన స్థాయిలో పంట చేలు పెరుగవు. ఈ క్రమంలో మళ్లీ ఎరువులు వేస్తూ అధిక మోతాదులో వినియోగించి పెట్టుబడి ఖర్చు పెంచుకుంటున్నారు. భూమిలో భాస్వరం నిల్వలు పెరిగిపోవడంతో సేంద్రియ కర్బనం తగ్గిపోయి నేల సారవంతం కోల్పోతుంది. ఫలితంగా పంటల దిగుబడి తగ్గిపోతుంది. ఈ పరిస్థితుల్లో రసాయన ఎరువుల వాడకం తగ్గించి.. సేంద్రియ, జీవ ఎరువులు వాడాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. పీఎస్‌బీలో ఉండే బ్యాక్టీరియా, సూక్ష్మజీవులు భూమిలో ఎన్నో ఏండ్ల నుంచి మొక్కలకు లభ్యం కాని స్థితిలో ఉన్న భాస్వరాన్ని కరిగించి మొక్కలకు అందిస్తాయని చెప్తున్నారు. పాస్ఫరస్ సాయిలబులైజింగ్ బ్యాక్టీరియా మార్కెట్‌లో పౌడర్,



ద్రవ రూపంలో లభిస్తుంది. వీటి ధర కూడా తక్కువే. ఎకరానికి సరిపోయే పీఎస్‌బీ రూ.400లోపే ఉంటుంది. ఎకరానికి 2 కిలోల పీఎస్‌బీ పౌడర్‌ను పేడ లేదా మట్టిలో కలిపి పొలంలో చల్లుకోవాలి. ద్రవ రూపంలో లభించే పీఎస్‌బీని ఎకరానికి లీటర్ చొప్పున పేడ లేదా మట్టిలో కలిపి చల్లుకోవాలి. పీఎస్‌బీని రెండు విధాలుగా ఉపయోగించవచ్చు. పొలంలో చల్లడం, విత్తనాలకు పీఎస్‌బీ పౌడర్‌ను నేరుగా పట్టించడం చేయవచ్చు. దాంతో పంటకు కావాల్సిన పోషకాలు పుష్కలంగా లభించి మొక్క వేర్లు బలంగా రావడంతోపాటు చేను ఏపుగా పెరుగుతుంది. ఫలితంగా 10 నుంచి 15 శాతం వరకు అధిక దిగుబడి పొందవచ్చు. రసాయన ఎరువల వాడకం తగ్గడంతో పెట్టుబడి ఖర్చులూ ఆదా అవుతాయి.

పంటలకు భాస్వరాన్ని రైతులు డీఏపీ, ఇతర కాంప్లెక్స్ ఎరువుల రూపంలో అందిస్తున్నారు. అందులోని ఎరువు మొత్తం మొక్కకు లభ్యం కాదు. ఎక్కువ భాగం భూమిలోనే నిల్వ ఉండిపోతుంది.


భూమిలో నిరుపయోగంగా నిల్వ ఉన్న భాస్వరాన్ని మొక్కకు అందించడానికి పీఎస్‌బీ ఎంతగానో ఉపయోగపడుతుంది. పీఎస్‌బీలో ఉండే బ్యాక్టీరియా భూమిలో ఉన్న భాస్వరాన్ని కరిగించి మొక్కకు అందిస్తుంది. దాంతో పంటలు ఏపుగా పెరుగుతాయి.

# 40 మందికి 69 పనిచేస్తున్నారు..?




వరంగల్, :వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలోని హెడ్ నర్సుల పనితీరుతో వైద్యాధికారులకు తలపోటు తప్పడం లేదా..? ఎంజీఎం ఆస్పత్రిని గాడిన పెట్టేందుకు స్వయంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు చొరవ చూపుతూ నిధులు, ఉద్యోగుల భర్తీ చేపడుతున్నా ఆశించిన ఫలితాలు రావడం లేదా..? వైద్య సేవలు మెరుగుపడకపోవడానికి ప్రధాన కారణాల్లో హెడ్ నర్సుల సేవలు అధ్వానంగా ఉండటమేనని వైద్య ఆరోగ్య శాఖకు నివేదిక అందిందా..? అంటే వైద్య వర్గాల నుంచి అవుననే సమాధానమే వస్తోంది. అంతేకాదు ప్రధానంగా ఎంజీఎంలో హెడ్ నర్సులుగా పనిచేస్తున్న కొంతమంది పూర్తిగా విధులను గాలికి వదిలేయడమే కాదు.. పైరవీ కారులుగా, యూనియన్ లీడర్లుగా చెలామణి అవుతూ వైద్యాధికారులను బెదిరింపులకు గురిచేసే స్థాయిలో ఉన్నట్లుగా తెలుస్తోంది. ఉత్తర తెలంగాణ జిల్లాలకు పెద్ద దిక్కుగా ఉన్న వెయ్యి పడకల వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో 40 మంది హెడ్ నర్సులు పనిచేయాల్సి ఉండగా లెక్కకు మించి విచిత్రంగా ఇక్కడ 69 మంది పనిచేస్తున్నారు. అయితే హెడ్ నర్సుల సంఖ్య గణనీయంగా ఉన్నా.. వైద్య సేవలను అందించడంలో అత్యంత కీలక పాత్ర పోషించాల్సిన హెడ్ నర్సులు పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో హెడ్ నర్సుల పనితీరుపై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖకు ఓ నివేదిక అందినట్లుగా దిశకు అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. 1000 పడకల ఎంజీఎం ఆస్పత్రిలో 40 మంది హెడ్ నర్సులు పనిచేయాల్సి ఉండగా.. విచిత్రంగా ఇక్కడ 69 మంది వరకు పనిచేస్తుండటం విశేషం. 69 మంది హెడ్ నర్సుల్లో ఎక్కువ మంది విధులను గాలికి వదిలేసిన వారే ఉన్నట్లుగా వైద్యుల ద్వారా తెలుస్తోంది. ఆస్పత్రిలో నిర్వహించే విధులను టైంపాస్ జాబ్‌గా పరిగణనిస్తున్నట్లుగా ఆరోపణలున్నాయి. వార్డుల్లోకి వెళ్లకుండా కేవలం క్యాబిన్లలోనే కూర్చుంటూ పొద్దుపుచ్చే ముచ్చట్లతో కాలం వెళ్లదీసి ఇంటిదారి పడుతున్నట్లుగా విమర్శలున్నాయి. కొంతమందయితే కనీసం సంబంధిత వార్డుకు డాక్టర్ వచ్చినప్పుడు కూడా అందుబాటులో ఉండరన్న విమర్శలు ఉన్నాయి. ఉన్నా తనకేం సంబంధం లేదన్నట్లుగా పేషంట్ గురించి వివరాలేమీ వారు డాక్టర్‌కు వివరించే పరిస్థితిలో ఉండకపోవడం విశేషం. ఇంత అధ్వానమైన పనితీరుతో మమ్మల్నే బెదిరింపులకు గురిచేయడం తప్పా.. వారు చేస్తున్నది శూన్యమని ఎంజీఎంలో ఓ సీనియర్ వైద్యుడు పేర్కొనడం గమనార్హం. విధుల విషయంలో అనేక కొర్రీలు పెడుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. నైట్‌షిఫ్ట్ డ్యూటీలను వద్దని, గ్రౌండ్ ఫ్లోర్‌లోనే తమకు డ్యూటీలు వేయాలని పట్టుబడుతున్న వారు ఉండటం గమనార్హం. వాస్తవానికి మొత్తం మూడు షిఫ్ట్‌ల్లో ఒక్కో ఇన్‌వార్డుకు ఒక్కో హెడ్ నర్సు స్టాఫ్ నర్సులను కో ఆర్డినేషన్ చేసుకుంటూ రోగులకు వైద్య సేవలు అందేలా చూడాల్సి ఉంటుంది. డాక్టర్లు రౌండింగ్ వచ్చినప్పుడు పేషంట్ ఇబ్బందులను దృష్టికి తీసుకెళ్లాల్సి ఉంటుంది. డాక్టర్లు రాసిన ప్రిస్క్రిప్షన్‌ను కూడా ఫాలో చేసేలా స్టాఫ్ నర్సులకు సూచనలు చేయాలి. ఫాలోఅప్‌ను కూడా పర్యవేక్షించాల్సి ఉంటుంది. పేషంట్‌తో మృదుస్వభావంతో మాట్లాడుతూ వారిలో మనోధైర్యం కల్పించాలి. అయితే కొంతమంది హెడ్ నర్సులు ఇవేమీ తమ పని కాదన్నట్లుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. వార్డుల పక్కన కేటాయించిన క్యాబిన్ల నుంచి కూడా కొంతమంది రావడం లేదన్న ఆరోపణలున్నాయి. స్టాఫ్ నర్సులకే విధుల బాధ్యతలను అప్పగించేస్తూ.. పర్యవేక్షణను గాలికి వదిలేస్తారన్న విమర్శలున్నాయి. ఎంజీఎంలో హెడ్ నర్సుల్లో కొంతమంది మాత్రం చాలా నిబద్ధతతో పనిచేస్తున్నా, మరికొంతమంది విధులపై అత్యంత నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నట్లు విమర్శలున్నాయి. ఇన్‌వార్డులోని పేషంట్లను ఎంతోఅప్యాయంగా పలుకరిస్తూ వారిలో మనోధైర్యం కలిగేలా మంచి మాటలు చెబుతూ ట్రీట్‌మెంట్ చేయాల్సిన హెడ్ నర్సులు రోగులపై దురుసుగా మాట్లాడటం, బాధకలిగించేలా, కించ పరిచేలా భాషను వాడుతున్నట్లుగా ఆస్పత్రి అధికారులకు నిత్యం ఫిర్యాదులు వెళ్తున్నాయి. వైద్యాధికారులు ఇదే విషయంపై సున్నితంగా మందలించినా.. చర్యలకు ఉపక్రమించినా కుల సంఘాలు, యూనియన్ నేతలతో, రాజకీయ పార్టీల నాయకులతో ఫోన్లు చేయించి మరీ వైద్యాధికారులనే బెదిరింపులకు గురిచేస్తున్నట్లు సమాచారం. సేవకు చిరునామా.. మానవత్వానికి ప్రతీకలా నిలిచే నర్సింగ్ వృత్తిని ఎంచుకున్న వారు ఎంతో నిబద్ధతతో పనిచేయాల్సింది పోయి ఇలా వ్యవహరిస్తుండటం బాధాకరమని ఎంజీఎం వైద్యులు, అధికార వర్గాల నుంచే విమర్శలు వ్యక్తమవుతుండటం గమనార్హం

# పక్కా ప్లాన్‌తో గులాబీ అడుగులు



వరంగల్, :జాతీయ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తున్న నేపథ్యంలో సీఎం కేసీఆర్ గ్రౌండ్ వర్క్ ప్రక్కాగా చేసుకుంటున్నారు. ఏ చిన్న సందర్భం వచ్చినా ఆయా రాష్ట్రాల్లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించేదుకు కోట్ల రూపాయాలను ప్రకటనలకు కుమ్మరిస్తున్నారు. తాజాగా కేంద్రంలో బీజేపీ అవలంబించిన మీడియా ప్రచారాన్ని తామూ వాడుకోవాలని టీఆర్ఎస్ పార్టీ నిర్ణయించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. జాతీయ రాజకీయాలపై సీఎం కేసీఆర్ ప్రకటన వెలువడగానే సోషల్ మీడియా సేవలను పెద్ద ఎత్తున వినియోగించేలా గులాబీ పార్టీ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో సోషల్ మీడియాను సమర్థవంతగా ఉపయోగించున్న బీజేపీ తాను అధికారంలోకి రావడాన్ని సులభతరం చేసుకుంది. ఇదే బాటలో టీఆర్ఎస్ పయణించబోతోందని అంచనా వేస్తున్నారు. ఇటీవల ఢిల్లీలో రైతు దీక్ష, తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ సొంత రాష్ట్ర మీడియాతో పాటు ఇతర రాష్ట్రాల మీడియాలో జోరుగా ప్రచార కార్యక్రమం నిర్వహించింది. వివిధ దినపత్రికల్లో ఫ్రంట్ పేజీ యాడ్లు ఇచ్చుకుంది. బీఆర్ఎస్ విషయంలో సోషల్ మీడియాను భారీ స్థాయిలో ఉపయోగించేలా ప్రణాళికలకు కసరత్తు చేస్తోందట. ఇప్పటికే :ఖీా పేరుతో సామాజిక మాధ్యమాల్లో కొత్త గ్రూపులు హల్ చల్ చేస్తున్నాయి. పీఎం కేసీఆర్, కేసీఆర్ సైన్యం, బీఆర్ఎస్ సైనికులు, కేసీఆర్ సేన అంటూ రచ్చ రేపుతున్నాయి. ఈ ఎనిమిదేళ్ల పాలనలో కేసీఆర్ ఏం సాధించారో వివరించేలా పోస్టులు గంపగుత్తల వెల్లువెత్తుతున్నాయి. రాబోయే రోజుల్లో ఇదే తరహాలో ప్రచార కార్యక్రమాలు సోషల్ మీడియాను దున్నేసేలా వ్యూహరచన చేస్తున్నారట. మోడీ సర్కార్‌ను టార్గెట్‌గా చేసుకుని అనేక ప్రశ్నలు ఈ గ్రూపుల ద్వారా సంధిస్తున్నారు. భవిష్యత్‌లో ఇలాంటి గ్రూపులను దేశవ్యాప్తంగా రన్ చేసే ఆలోచన టీఆర్ఎస్ పెద్దలకు ఉందట. ఈ పని కోసం కొన్ని ప్రత్యేక బృందాలను సిద్ధం చేసుకున్నారని, మరికొన్ని టీమ్ లను త్వరలో రిక్రూట్ చేసుకుంటానే ప్రచారం రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఏ రాష్ట్రంలో ఎలాంటి స్ట్రాటజీతో ముందుకు వెళ్లాలి. ఆ రాష్ట్రాల్లో ముఖ్య నేతలు ఎవరూ అనే జాబితా ఇప్పటికే తయారు చేసుకున్నారని ఈ మేరకు త్వరలో ఆయా రాష్ట్రాల్లో సోషల్ మీడియా గ్రూపులు ఏర్పాటు చేయాలనేది లక్ష్యంగా పెట్టుకున్నారట. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల వల్ల దేశం ఏం కోల్పోయిందో వివరించేలా వీరి పని తీరు ఉండబోతోందట

# దుమారం రేపుతున్న పంచాయితీ నిధుల లెక్క



నిజామాబాద్, :కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య నిధుల పంచాయతీ తీవ్ర దుమారాన్ని రేపుతోంది. ఉద్దేశపూర్వకంగానే మోడీ సర్కార్ తెలంగాణను ఇబ్బందులకు గురి చేస్తోందని టీఆర్ఎస్ విమర్శిస్తోంది. అయితే టీఆర్ఎస్ సరైన రీతిలో స్పందించకపోవడం వల్ల కేంద్రం వద్ద పెండింగ్ లో రూ.వందల కోట్లు మూలుగుతున్నట్లు తాజాగా వార్తలు రావడం సంచలనం అవుతోంది. ఈ మేరకు రాష్ట్రానికి తాము కోరిన నివేదికను ఇచ్చి మీ డబ్బులను మీరు తీసుకోండని లేఖ రాయడం రాజకీయంగా చర్చనీయాంశం అవుతోంది. ధాన్యం కొనుగోళ్లపై ఆడిట్ నివేదికలు ఇవ్వాలని కేంద్రం కోరుతోంది. ఈ నివేదికలు పంపి రాష్ట్రానికి రావాల్సిన నిధులను తీసుకోవాలని కేంద్రం సూచిస్తోంది. అయినా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ నుండి స్పందన రావడం లేదని తెలుస్తోంది. 2014-15 నుండి ఆడిట్ నివేదికలు కేంద్రానికి అందడం లేదట. ఆ నివేదికలు చేరవేయకపోవడంతో కేంద్రం వద్ద రూ.వందల కోట్లు పెండింగ్ లో పడిపోయినట్లు తెలుస్తోంది. ఇకనైనా నివేదికలు పంపాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ, వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా మరో లేఖ రాయడంతో అధికారులు ఇప్పుడు ఉరుకులు పరుగులు పెడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. రాష్ట్రం నుంచి బియ్యం సరఫరా చేసిన తర్వాత కేంద్ర ప్రభుత్వ నియంత్రణలోని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రభుత్వానికి 90-95 శాతం వరకు నిధులు విడుదల చేస్తుంది. ఆడిట్ నివేదికలు అందాక మిగిలిన మొత్తాన్ని రిలీజ్ చేస్తుంది. ఏటా రెండు సీజన్ల ధాన్యం కొనుగోళ్లు పూర్తి అయిన తర్వాత ఏడాదిలోగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఆడిట్ నివేదికలను కేంద్రానికి పంపాల్సి ఉంటుంది. అయితే రాష్ట్రం ఏర్పడిన ఏడాది 2014-15 వానాకాలపు సీజన్ నుంచి అధికారులు ఈ నివేదికలు పంపకపోవడంతో రూల్స్ ప్రకారం ఎఫ్ సీఐ 5 శాతం నిధులను విడుదల చేయడం లేదట. ఈ ఏడేళ్లుగా ప్రతిఏటా ఐదు శాతం నిధులు కేంద్రం వద్దే ఉండిపోతున్నాయి. ఇదిలా ఉంటే నిధుల సమీకరణ కోసం అనేక ప్రయత్నాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. ఇన్నేళ్లుగా ఆడిట్ నిర్వహణకు ఎందుకు ఇంత జాప్యం చేస్తోందనే సందేహాలు హాట్ టాపిక్ గా మారాయి.

# పల్లెల్లో పచ్చదనం పెంపొందించాలి



ఆదిలాబాద్: పల్లెల్లో పచ్చదనం పెంపొందిం చాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కోటారి, ఝరి, మోడి గ్రామాల్లో పల్లెప్ర గతి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ పల్లెల్లో పచ్చదనం పెంపొందించి ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు నిర్వహించిన వ్యాసరచన, ఇతర పోటీల్లో విజేత లకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం మొక్కలు నాటారు. కొత్తగూడ గ్రామాన్ని సందర్శిం చి పారిశుధ్య పనులను పరిశీలించారు. మరోసారి శానిటే షన్ చేపట్టాలని ఆదేశించారు. ఝరి, మోడి గ్రామాల్లో పర్యటించి రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. అనంతరం చెత్తసేకరణ, సెగ్రిగేషన్‌షెడ్‌లో జరుగుతున్న ఎరువుల తయారీని పరిశీలించారు. అనంతరం క్రిమిటోరియం, వైకుంఠదామాలను పరిశీలించి పల్లె ప్రగతిలో చేపట్టినపనులను పరిశీలించారు. కార్యక్ర మంలో ఎంపీపీమోతీరాం,జడ్పీటీసీ ధ్రుపతా బాయి, ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్ తదితరులు ఉన్నారు.వృద్ధులను వేధిస్తే చర్యలుఆసిఫాబాద్: వృద్ధులను వేధిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్‌రాహుల్‌రాజ్ అన్నారు.

# పారిశుధ్య పనులపై దృష్టి సారించాలి



ఆదిలాబాద్: గ్రామాల్లో పారిశుధ్యం, పచ్చదనంపై దృష్టి సారించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గాదిగూడ మండలంలోని రూప్పాపూర్, మేడిగూడ గ్రామాల్లో పర్యటించారు. నర్సరీని పరిశీలించారు. మొక్కలకు సంబందించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మేడిగూడ పాఠశాలలో మన ఊరు, మన బడి ద్వారా చేపడుతున్న మరమ్మతు పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలన్నారు. క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు. ఇందులో తహసీల్దార్ అర్క మోతిరాం, ఎంపీడీవో రామేశ్వర్, ఎంపీపీ యోగేశ్వర్, ఎంపీవో కలీం, సర్పంచ్‌లు, కార్యదర్శులు ఉన్నారు. జైనథ్: రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం చేపడుతున్న ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రిజ్వాన్‌బాషాషేక్ అన్నారు. శుక్రవారం మండలంలోని నిరాల, లేఖర్‌వాడ, పెండల్‌వాడ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. కార్యక్రమం లో ఎంపీపీ ఎం.గోవర్ధన్, జడ్పీటీసీ తుమ్మల అరుందతివెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ భోజన్న, తహసీల్దార్ రాఘవేందర్‌రావు, ఎంపీడీవో వి.గజానన్‌రావ్, ఎంపీఈవో వెంకట్‌రాజ్, ఏపీవో మేఘమాల, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు. సిరికొండ: పల్లె ప్రగతితో గ్రామాల్లో కొత్త శోభ నెలకొందని డీఆర్‌డీఏ పీడీ కిషన్ అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాలను సందర్శించిన ఆయ న సిరికొండ, రిమ్మలోని తెలంగాణ క్రీడాప్రాంగణం స్థలం, పల్లె ప్రకృతివనం, నర్సరీ, డంపింగ్‌యార్డ్, వైకుంఠ?ధామాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి, పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టే ప్రతీ అభివృద్ధి కార్యక్రమంలో అందరిని భాగస్వాములను చేయాలన్నారు. ఇందు లో ఎంపీడీవో సురేష్, ఏపీవో శేషారావ్, సర్పంచ్‌లు ఓరుగంటి నర్మదాపెంటన్న, అనిల్ కుమార్, టీఏలు ధన్‌రాజ్, సుభాష్, మోహన్‌సింగ్, తదితరులున్నారు. ఇంద్రవెల్లి: పల్లెప్రగతి కార్యక్రమంలో బాగంగా గ్రామాల్లో పారిశధ్య పనుల ను నిరంతరం చేపట్టాలని డీఎల్పీవో భిక్షపతిగౌడ్ సూచించారు. శుక్రవారం మండలంలోని దోడంద, గట్టెపల్లి గ్రామాల్లో పల్లెప్రగతి కార్యక్రమాలను, పల్లెప్రకృ తి వనాలను, నర్సరీలలో మొక్కలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మొ క్కలు నాటడం, పారిశుధ్య పనులను నిరంతరం చేపట్టాలని సూచించారు. ఆయ న వెంట సర్పంచ్‌లు తుంరం నాగోరావు, కుమ్ర మోహన్‌రావు తదితరులున్నారు. బేల: ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న బేల మండలంలోని వరర్ గ్రామంలో ఆదివాసీలతో కలిసి స్టెప్పులు వేశారు. శుక్రవారం పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా గుంజాల రమేష్ కళాజాత బృందం పాడిన రెలా రెలా రెలా పాటపై ఎమ్మెల్యే ఆదివాసీలతో కలిసి నృత్యం చేసి అందరిని అలరించారు. వీరితో లైబ్రరీ చైర్మన్ మనోహార్ స్టెప్పులు వేశారు. అనంతరం గ్రామస్థులు ఎమ్మెల్యే జోగు రామన్నను సన్మానించారు. ఇచ్చోడ రూరల్: పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి పారిశుధ్య పనులను పరిశీలించారు. జామిడి, గేర్జం, ముఖ్ర(బి), దేవుల్‌నాయక్ తండా గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు, నర్సరీ, సెగ్రిగేషన్, షెడ్‌లను సందర్శించారు. కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీవో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు. బజార్‌హత్నూర్: మండలంలో హరితాహారం కోసం నిర్వహిస్తున్న నర్సరీల నిర్వహణపై ప్రత్యేకదృష్టి సారించాలని డిప్యూటీ సీఈవో రాథోడ్ రాజేశ్వర్ అన్నా రు. శుక్రవారం మండలంలోని పిప్రి, గిర్నూర్ గ్రామాలలో నిర్వహిస్తున్న నర్సరీల ను, పల్లెప్రగతి పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ హరితాహారంలో నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేందర్ రెడ్డి, ఏపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ పాల్గొన్నారు

# పత్తి సాగుతో దిగుబడులు సాధించాలి



హైదరాబాద్ : రైతులు అధిక సాంద్రత పత్తి సాగుతో అధిక దిగుబడులను సాధించాలని ఎంపీపీ ముండే విమలాబాయి, జడ్పీటీసీ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని బంబార గ్రామంలో జాతీయ ఆహారభద్రత మిషన్‌లో భాగంగా రైతులకు కంది విత్తనాలను, మిషన్ సంపూర్ణ పోషణ అభియాన్‌లో భాగంగాతృణధాన్యాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు చిరుధాన్యాల సాగుచేసి పోషకాహార లోపాన్ని నివారిం చాలన్నారు. కార్యక్రమంలో ఏడీఏ మిలింద్, సర్పంచు సయ్యద్ అయ్యూబ్, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ నేతాజీ పాల్గొన్నారు. చిరుధాన్యాలను సాగు చేయాలని జడ్పీ వైస్‌చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో చిరుధాన్యాల పంపిణీని ఎంపీపీ సులోచనతో కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాలు రాగులు, సజ్జలు, కొర్రలు, ఊదలు వందశాతం రాయి తీపై ప్రభుత్వం అందిస్తోందన్నారు. బెజ్జూరు: మండలంలోని తలాయిలో రైతులకు ఉచితంగాచిరుధాన్యాలు, అలాగే యూరియా పంపిణీ చేశారు. జడ్పీటీసీ పుష్పలత, ఏఈవో శ్రీధర్, సర్పంచ్ చంద్రకళ, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు



లక్షెట్టిపేట : లక్షెట్టిపేట పట్టణం లోని 30 పడకల ఆసుపత్రి అభివృద్ధికి వైద్య విధాన పరిషత్ ద్వారా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా వైద్య విధాన పరిషత్ కో ఆర్డినేటర్ డాక్టర్ అరవింద్ పేర్కొన్నారు. లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన సందర్శించారు. ఆసుపత్రిలోని వార్డులను, వసతులను పరిశీలించారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. అనంతరం సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఇప్పటి వరకు సామాజిక హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)గా ఉన్న ఆసుపత్రిని వైద్య విధా న పరిషత్‌కు మార్చామన్నారు. ప్రస్తుతం 30 పడకల ఆసుపత్రిగా కొనసాగనున్న ఈ ఆసుపత్రికి భవనం మంజూరైందన్నారు. ప్రస్తుతం ఉన్న సిబ్బందితోనే వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. త్వరలో వైద్య విదాన పరిషత్ పూర్తిస్థాయి సిబ్బందిని ఏర్పాటు చేసి చర్యలు చేపడుతుం దన్నారు. ఇప్పటి నుంచి ఆసుప త్రిలో ఆరోగ్యశ్రీ సేవలు కూడా అందుబాటులో ఉంటాయన్నారు. ప్రసవాల సంఖ్యను పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. గతంలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుకు అవకాశం ఉన్నా మంచి ర్యాలలో మెడికల్ కాలేజీ అవుతున్నందున ఆరోగ్య శాఖ మంత్రి ఇక్కడ 30 పడకల ఆసుపత్రికి పరిమితం చేశారని తెలిపారు.

# పల్లె ప్రగతితో గ్రామాలకు కొత్త శోభ



బోయినపల్లి, : పల్లె ప్రగతి కార్యక్రమంతో గ్రామాలు కొత్త శోభ సంతరించుకుంటున్నాయని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా బోయినపల్లి మండల కేంద్రంలో ఎమ్మెల్యే రవిశంకర్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు. గ్రామంలోని పల్లె ప్రగతి పనులను పరిశీలించారు. అనంతరం గ్రామానికి చెందిన ఓ రైతు మృతిచెందగా బాధిత కటుంబానికి రూ.5 లక్షల రైతుబీమా చెక్కును అందించారు. ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, వైఎస్ ఎంపీపీ కొనకటి నాగయ్య, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, సర్పంచ్‌గుంటి లతాశ్రీ శంకర్, ఎంపీటీసీ స్థంబ బుచ్చమల్మ లక్ష్మీరాజం, సెస్ డైరెక్టర్ మేడుదుల మల్లేశం, ఏఎంసీ చైర్మన్ లెంకల సత్యనారాయణరెడ్డి, వైస్ చైర్మన్ చిక్కాల సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఐదో విడత పల్లె ప్రగతిలో భాగంగా మండలంలోని తుర్కపల్లె గ్రామంలో శ్రమదానం కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని స్థానిక హనుమాన్ ఆలయం వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించారు. సర్పంచ్ కాశోల్ల పద్మ దుర్గాప్రసాద్, కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు పాల్గొన్నారు. కోనరావుపేట : కోనరావుపేట మండలంలో పల్లె ప్రగతి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామాల్లో అధికారులు వాడవాడనా తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటున్నారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు చెత్తాచెదారాన్ని తొలగిస్తూ పరిశుభ్రం చేస్తున్నారు. నేటితో పల్లె ప్రగతి కార్యక్రమం ముగియడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు పనుల్లో నిమగ్నమయ్యారు.

# పిల్లలను కట్టడి చేయాల్సిన బాధ్యత మనపై ఉంది



జమ్మికుంట, పిల్లలను కట్టడి చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని ధర్మారంలో డంపింగ్ యార్డు, క్రీడా మైదానం, మోత్కులగూడెంలో స్మశాన వాటిక, నాయిని చెరువు దగ్గర క్రీడా మైదానం, ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి. జెడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయతో కలిసి ప్రారంభించారు. పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైద్రాబాద్‌లో బాలికపై అత్యాచార ఘటన బాధాకరం అన్నారు. సెల్‌ఫోన్లలో చూడ కూడని వీడియోలు, దృశ్యాలు చూస్తున్నారని, పిల్లల భవిష్యత్తు అంతా మన చేతుల్లో ఉందని తెలిపారు. మన పిల్లల బాధ్యత మనపై ఉందన్నారు. బండి సంజయ్, ఈటల రాజేందర్‌లు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధి కోసం అప్పులు చేస్తే విమర్శలు చేయడం సరికాదన్నారు. ప్రజలు కొన్న ప్రతి వస్తువు మీద నుండి వచ్చే పన్నుల ద్వారా రాష్ట్ర ఆదాయం ఏర్పడుతుందన్నారు. పింఛన్లు, అధికారుల జీతాలు, అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాలు ఇలా అన్ని రాష్ట్ర ప్రభుత్వ సంపద నుంచి ఇవ్వాల్సి వస్తుందన్నారు. ప్రతి పైసకు పక్కా లెక్క ఉంటుందని, ఇష్టం వచ్చినట్లు చేయరాదని తెలిపారు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిలోముందుకు తీసుకు వెళ్తున్న గొప్ప వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు. దేశానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు.

# అవకాడో పండు.. ఔషధాలు మెండు



సంగారెడ్డి :పండ్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వైద్యులు నిత్యం వీటిని తీసుకోవాలని సూచిస్తుంటారు. వీటిలో అత్యధికంగా మాంసకృత్తులు ఉంటాయి. అనారోగ్య సమస్యల పరిష్కారానికి అవకాడో పండును ఎక్కువగా సిఫారసు చేస్తుంటారు. దీన్ని బట్టర్ ఫ్రూట్‌గా పిలుస్తుంటారు. జిల్లాతో పాటు రాష్ట్రంలోనూ ఈ పంట విస్తీర్ణం అంతగా లేకపోవడంతో ఇతర రాష్ట్రాలపై ఆధారపడాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో కొండాలక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం అవకాడో సాగు విస్తీర్ణం పెంపుపై దృష్టిసారించింది. ఇందులో భాగంగా సంగారెడ్డిలోని ఫల పరిశోధనా స్థానం (ఎఫ్ఆర్ఎస్)లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎఫ్ఆర్ఎస్‌లో అవకాడో తోటల పెంపకంపై ఔత్సాహిక రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ నీరజ ప్రభాకర్, రిజిస్ట్రార్ భగవాన్, ఎఫ్ఆర్ ప్రధాన శాస్త్రవేత్త రాజ్‌కుమార్‌తో పాటు ఐఐహెచ్ఆర్ బెంగళూరు ప్రధాన శాస్త్రవేత్త డా.కరుణాకరన్ దీని సాగుతో ఉండే లాభాలను వివరించారు. తమిళనాడులో సత్ఫలితాలు సాధిస్తున్న రైతు తిరు టీవీఎస్ఎన్ వీర అరసు పాల్గొని తన అనుభవాలను పంచుకుని సందేహాలు నివృత్తి చేశారు. సదస్సు అనంతరం కొండాపూర్ మండలం అలియాబాద్‌కు చెందిన డా.శ్రీనివాస్‌కు సంబంధించిన వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. అవకాడో సాగుపై ఇప్పటికే ఎఫ్ఆర్ఎస్‌లో ప్రయోగాత్మక సాగుకు శ్రీకారం చుట్టారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో సాగు అధికంగా ఉండటంతో అక్కడి నుంచి మొక్కలను తెప్పించారు. తమిళనాడుకు చెందిన టీకేడీ-1, హెఏఎస్ఎస్, హెఈఎల్ఈఎన్, కర్ణాటకకు చెందిన అర్క సుప్రీమ్, 13-1 రకాలను ఎఫ్ఆర్ఎస్‌లో సాగు చేస్తున్నారు. ఇందుకు 1000 చదరపు మీటర్ల స్థలాన్ని ప్రత్యేక బ్లాక్‌గా ఏర్పాటుచేశారు. ఫలితాల ఆధారంగా ఇక్కడి రైతులకు మంచి రకాలను సిఫారసు చేయనున్నారు. అవకాడోలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మార్కెట్‌లో వీటికి డిమాండ్ అధికంగా ఉంటుంది. ఇతర దేశాల నుంచి దిగుమతులు చేసుకోవాల్సి వస్తోంది. తమిళనాడు, కర్ణాటక, కేరళలలో ఇప్పటికే ఎంతోమంది పండిస్తున్నారు. తెలంగాణలోనూ విస్తరించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. ముందుకు వచ్చే రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుంది. రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. ఇది కొత్త పంటేమీ కాదు. 100 ఏళ్ల కిందటే మన దేశంలోకి ప్రవేశించింది. ప్రతి ఏటా రూ.వెయ్యి కోట్ల విలువైన అవకాడో పండ్లను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. సింగిల్ విండో గ్రాఫ్టింగ్ చేస్తే అధిక లాభాలు వస్తాయి.

# తుది దశకు.. బహుళ వాణిజ్య సముదాయం



జహీరాబాద: నిమ్జ్ (జాతీయ ఉత్పాదక పెట్టుబడి మండలి).. ఆటో మొబైల్ పారిశ్రామిక వాడలు.. ఈవీ పార్కు.. పవన, సౌర విద్యుత్తు కేంద్రాలతో ప్రగతి పరుగులు తీస్తున్న జహీరాబాద్‌లో రైల్వేశాఖ నిర్మిస్తున్న వాణిజ్య సముదాయంతో మరో గుర్తింపు సొంతం చేసుకోనుంది. దక్షిణమధ్య రైల్వే-ప్రైవేటు భాగస్వామ్యంతో పట్టణంలోని రైల్వేస్టేషన్ పరిసరాల్లో బహుళ వాణిజ్య సముదాయం నిర్మాణం తుది దశకు చేరుకుంది. వేగంగా విస్తరిస్తున్న పట్టణంలో హైస్ట్రీట్ పేరిట రూ.20 కోట్లతో దీనిని నిర్మిస్తున్నారు. తెలంగాణ-కర్ణాటక సరిహద్దు అంతర్రాష్ట్ర పట్టణం జహీరాబాద్ మీదుగా నిజాం పాలకుల కాలంలో వికారాబాద్-పర్లీ వైజనాథ్ రైలు మార్గం నిర్మితమైంది. పారిశ్రామిక వాడలు సహా వాణిజ్య పంటల సాగుతో జాతీయ స్థాయిలో ఎగుమతులు, దిగుమతులు నిర్వహించే పట్టణంలో దేశంలో అన్ని రాష్ట్రాల ప్రజలు ఇక్కడ నివాసం ఉంటారు. దశాబ్ద కాలానికి..: అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లోని రైల్వేస్టేషన్‌లో బహుళ వాణిజ్య సముదాయాలు నిర్మించాలని దశాబ్దం క్రితం ప్రవేశపెట్టిన రైల్వే బడ్జెట్‌లో ప్రభుత్వం జహీరాబాద్ స్టేషన్‌ను ఈ జాబితాలో చేర్చింది. స్టేషన్ పరిసరాల్లో మల్టీ ఫంక్షనల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి సువిశాల స్థలం అందుబాటులో ఉండటంతో వాణిజ్య సముదాయం మంజూరు చేశారు. ఐదేళ్ల క్రితం అనుమతులు, అధికారిక ఉత్తర్వులు వెలువడంతో రైల్ ల్యాండ్ డెవలప్‌మెంట్ అథారిటీ- భారత్ (విజన్ జహీరాబాద్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్) రైల్వే, ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మాణ పనులు చేపట్టారు. గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు మొదటి, రెండో అంతస్తు నిర్మించిన సముదాయంలో 50 చొప్పున 150 దుకాణాలు అందుబాటులోకి రానున్నాయి. నాలుగేళ్ల క్రితం పనులు ప్రారంభించినప్పటికి ఆగుతూ సాగుతూ జరిగిన నిర్మాణ పనులు ఎట్టకేలకు తుది దశకు చేరుకున్నాయి. వాణిజ్య సముదాయం నిర్వహణ బాధ్యతను 40 ఏళ్ల పాటు నిర్మాణ సంస్థకు అప్పగించారు. నిర్మాణ సంస్థ అద్దె, లీజు ప్రాతిపదికన ముందుకు వచ్చే వ్యాపారులకు స్థలం కేటాయింపు చేపట్టనున్నారు. ఇందులో వస్త్ర, వాణిజ్య, వ్యాపార దుకాణాలు సహా బంగారు నగల దుకాణాలు, రెస్టారెంట్లు, హోటళ్లు, కార్యాలయాలు, ఔత్సాహికులు ముందుకు వస్తే మల్టిప్లెక్స్‌ల నిర్మాణానికి స్థలాన్ని కేటాయిస్తామని నిర్మాణదారులు చెబుతున్నారు. పార్కింగ్ ఇక్కట్లు లేకుండా భారీ స్థాయిలో సెల్లార్ నిర్మాణం చేపట్టారు. వినియోగదారులు సేద తీరేందుకు ఉద్యానవనం పనులు పూర్తి చేశారు. వాణిజ్య సముదాయం అందుబాటులోకి వస్తే జహీరాబాద్ వాసులకు కొత్త అనుభూతి మిగలనుంది.


## విద్యుత్తు కోతలతో అన్నదాతల కంటతడి

# నీరందక ఎండుతున్న పైర్లు



ఖమ్మం: విద్యుత్తు కోతలతో పంటల సాగు ప్రశ్నార్థకంగా మారింది. ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తుందని రైతులు ఆనందంతో యాసంగిలో వరి సాగుకు మొగ్గుచూపారు. నాట్ల ప్రక్రియ పూర్తయ్యిందో.. లేదో విద్యుత్తు కోతలు ప్రారంభమయ్యాయి. పక్షం రోజులుగా సరిపడా నీరందక పైర్లు బీటలు వారుతున్నాయి. కళ్లెదుటే పైర్లు ఎండిపోతుండటంతో అన్నదాతలు దిక్కుతోచని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఖమ్మం జిల్లాలో 1.06లక్షలు, భద్రాద్రి కొత్తగూడెంలో 47,978 వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. ఉభయ జిల్లాల్లో సాయంత్రం 5గంటల సమయంలో 606 మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ ఏర్పడింది. గతేడాది ఇదే సమయానికి 468మెగావాట్లు మాత్రమే ఉంది. అసాధారణంగా డిమాండ్ పెరగడంతో ఉపకేంద్రాలపై ఒత్తిడి పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వరి, మిర్చి, మొక్కజొన్న, కూరగాయలు, పామాయిల్, పప్పుదినుసులు, పండ్లతోటలు సాగవుతున్నాయి. చెరువులు, కాల్వల కింద మినహా మిగిలిన ప్రాంతాల్లో వ్యవసాయ మోటార్ల వినియోగంతో విద్యుత్తు డిమాండ్ భారీగా పెరుగుతోంది. ఉమ్మడిగా నీటిని వినియోగించుకునే బావి పరిధిలో ఎకరం విస్తీర్ణంలో వరి సాగుచేశాం. మరో అర ఎకరంలో కూరగాయలు పండిస్తున్నాం. విద్యుత్తు కోతల నేపథ్యంలో సరిపడా నీరందక వరిపైరు నిలువునా ఎండిపోతోంది. మరో నాలుగైదు రోజులు ఇదే పరిస్థితి కొనసాగితే.. ఆతర్వాత నీరందించినా పంట చేతికందదు. ఎకరం పొలం దున్నడానికి రూ.6,500, నాటు వేసేందుకు రూ.4వేలు, ఎరువుల ఖర్చు రూ.2వేలు వెరసి ఇప్పటివరకు రూ.12,500 వెచ్చించాం. పది రోజులుగా అధికారులు సమయపాలన పాటించకుండా ఇష్టమొచ్చినట్లు విద్యుత్తు సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం రెండెకరాల్లో మిర్చి, మరో రెండెకరాల్లో పెసర పంట పండిస్తున్నాను. గంటకు మించి విద్యుత్తు సరఫరా కాకపోవటంతో తడిచిన సాళ్లే తడుస్తున్నాయి. కనీసం నాలుగు గంటల పాటు వరుసగా విద్యుత్తు సరఫరా చేయాలి.

# క్రీడా ప్రాంగణం.. ఏర్పాటుకు గ్రహణం





కమాన్‌పూర్: గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ఆటలపై ఆసక్తి, ప్రతిభ ఉన్నా ప్రదర్శించే వేదికలు కరవయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టినా స్థలం కొరత, వివాదాలతో నిర్మాణాలు ముందుకు సాగడం లేదు. పోలీసు ఉద్యోగాల కోసం పరుగు, వ్యాయామం, ఇతర సందర్భాల్లో సరైన వేదికలు లేక రహదారులు, పంట పొలాలు, వాగుల తీర ప్రాంతాల్లో యువత ఇబ్బందులు పడ్డారు. ముత్తారం మండలంలో 14 పంచాయతీలుండగా దర్యాపూర్, మచ్చుపేట, మైదంబండ, ఓడేడ్‌లలో మాత్రమే క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. మిగిలిన పది గ్రామాల్లో స్థలం కొరత, ప్రభుత్వ భూమి ఉన్న చోట వివాదా ల కారణంగా పనులు ముందుకు సాగడం లేదు. అడవిశ్రీరాంపూర్, సీతంపేట, ముత్తారం, పారుపల్లి, ఖమ్మంపల్లిలో స్థలం విషయంలో వివాదాలు, ఇతర కారణాలతో పనులు జరగడం లేదు. హరిపురం, ఇప్పలపల్లి, కేశనపల్లి, లక్కారం, పోతారం గ్రామాల్లో ప్రభుత్వ స్థలం సమస్యగా మారింది. దీంతో క్రీడా ప్రాంగణాల ఏర్పాటులో జాప్యం జరుగు తోంది. ప్రజాప్రతినిధులు, సర్పంచులు ముందుకు వచ్చి సమస్యలు పరిష్కరించి, స్థలాన్ని గుర్తిస్తే యువతకు ప్రయోజనం చేకూరుతుంది. మండలంలో నిర్మించిన నాలుగు క్రీడా ప్రాంగణాలు ఆటలు ఆడేందుకు సక్రమంగా లేవు. ఓడేడ్‌లో క్రీడా ప్రాంగణం మానేరు సమీపంలోని గుట్ట ప్రాంతంలో ఏర్పాటు చేశారు. ఇక్కడికి వెళ్లడం, ఆడటం కష్టమే. మచ్చుపేటలో స్థలం లేక చెరువు సమీపంలో నిర్మించారు. ఇక్కడ సరిపడా స్థలం లేదు.వర్షాకాలంలో ఇబ్బందులు పడాల్సిందే. దర్యాపూర్‌లో ప్రాంగణంలో పిచ్చిమొక్కలు, బండరాళ్లతో నిండి ఉంది.
ఇక్కడ క్రీడలు ఆడేందుకు అనుకూలంగా లేదు. క్రీడా ప్రాంగణాలను ఉపాధిహామీ పథకంలో రూ.4.19 లక్షల నిధులతో చేపడుతున్నారు. ఇందులో బోర్డు ఏర్పాటు, గ్రావెల్ వేయడం, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో కోర్టులు, సంబంధిం చిన నెట్, పోళ్లు, వ్యాయామం కోసం సింగిల్, డబుల్ బార్ ఏర్పాటు చేస్తారు. ఇందులో కూలీ వేతనం రూ.2.18 లక్షలు, మెటీరియల్ ఖర్చులు రూ.1.85 లక్షలు కేటాయించారు. మండలంలో చేపట్టిన నాలుగు క్రీడా ప్రాంగణాలకు రూ.45 వేల చొప్పున చెల్లించినట్లు అధికారులు తెలిపారు. ప్రాంగణాల నిర్మాణానికి నిధులు సక్రమంగా రావడం లేదని సర్పంచులు చెబుతున్నారు.

# నిరుద్యోగ యువతకు టాస్క్ చేయూత




కరీంనగర్: డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, ఇతర ఉన్నత కోర్సులు అభ్యసించిన తర్వాత ప్రతి ఒక్కరి లక్ష్యం కొలువు. ప్రభుత్వ ఉద్యోగాల్లో అందరికీ అవకాశం ఉండకపోవడంలో చాలామంది ప్రైవేటు ఉద్యోగాలు, సాఫ్ట్‌వేర్ రంగాల వైపు దృష్టి సారిస్తున్నారు. ఈ కొలువు రావాలన్నా నైపుణ్యం, విషయ పరిజ్ఞానం, సృజనాత్మకత, ఆంగ్లభాషపై పట్టు అవసరం. ఉమ్మడి జిల్లా నుంచి ఏటా వేల సంఖ్యలో ఇంజినీరింగ్, డిగ్రీ పట్టాలు తీసుకుంటున్నారు. ఉద్యోగ సాధనలో సరైన నైపుణ్యాలు లేక వెనుకబడుతున్నారు. అలాంటి వారికి టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ నాలెడ్జ్) చేయూతనిస్తోంది. కరీంనగర్‌లోని ప్రాంతీయ శిక్షణ కేంద్రం (ఐటీటవర్)లో సాఫ్ట్‌వేర్, బ్యాంకింగ్ రంగాల్లో ఉచిత శిక్షణ అందగా ఉంటుంది. డిగ్రీ, ఇంజినీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ చదివిన వారు సాఫ్ట్‌వేర్ రంగం వైపు అడుగులు వేయాలనుకునే వారికి కరీంనగర్‌లోని ఉజ్వల పార్క్ సమీపంలోఐటీటవర్‌లో టాస్క్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇస్తున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు ఉంటుంది. అభ్యర్థులు ఎంచుకున్న రంగాల వారీగా జాబితా తయారు చేస్తారు. తర్వాత బ్యాచ్‌ల వారీగా అభ్యర్థుల చరవాణికి సందేశం వస్తుంది. టాస్క్ పలు కార్పొరేట్ కంపెనీలతో ఒప్పందం చేసుకుంది. దరఖాస్తు, శిక్షణ, కంపెనీల్లో ఉన్న ఉద్యోగావకాశాలు ఎలాంటి అర్హతలు కావాలో పూర్తి వివరాలు కూడా సంబంధిత వెబ్‌సైట్లో లభిస్తాయి. ప్రస్తుతం కళాశాలల్లో చదువుతున్న వారికి ఇందులో అవకాశం ఉండదు. టాస్క్ ఆధ్వర్యంలో ఆయా కళాశాలల వారీగా విద్యార్థుల పేర్లు నమోదు చేసుకుంటే అక్కడే శిక్షణ ఇస్తారు. బీటెక్ విద్యార్థుల ప్రాజెక్టు సంబంధించి సాయంత్రం వేళల్లో సలహాలుఇస్తున్నారు. ఇది సాంకేతిక విద్యను అభ్యసిస్తున్న వారికి ఎంతో ఉపయోగపడుతుంది. కరీంనగర్ ఐటీ టవర్‌లో ఏర్పాటు చేసిన టాస్క్ ప్రాంతీయ శిక్షణ కేంద్రం ప్రత్యేకమైంది. రెండు తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, సమావేశ మందిరం ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా తీర్చిదిద్దారు. ప్రతి బ్యాచ్‌కు 50 మంది చొప్పున ఇప్పటి వరకు 700 మందికి పైగా ఇక్కడ శిక్షణ తీసుకున్నారు. ఉద్యోగాలు సాధించిన వారు ఉన్నారు. ఫిబ్రవరి నుంచి కొత్త బ్యాచ్‌లు మొదలయ్యాయి. హైదరాబాద్‌లాంటి నగరాల్లో ఉండే వారికి అనేక కోచింగ్ సెంటర్లు ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉండి చదువుకునే వారికి అలాంటి సౌకర్యం ఉండదు. పట్టణాలకు వెళ్లడం అంటే ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. ఇలాంటి పరిస్థితుల్లో నైపుణ్యాలు లేక చాలామంది కొలువులకు దూరమవుతున్నారు. గ్రామీణ యువతకు టాస్క్ ఆధ్వర్యంలో శిక్షణ వరంగా మారింది.జావా, ఇతర ప్రోగ్రామింగ్ కోర్సులను హైదరాబాద్‌లాంటి ప్రాంతాల్లో నేర్చుకుంటే లక్షలు వెచ్చించాల్సి ఉంటుంది. అవే కోర్సులకు ఇక్కడ ఉచితంగా నేర్పిస్తున్నారు. ఇక్కడ తర్ఫీదు పొందిన అనేక మంది వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలు సాధించారు.

# అక్రమాల జోరు.. పేర్లు తారుమారు




ఆదిలాబాద్:పట్టా భూములతోపాటు ప్రభుత్వ, అసైన్డ్, లావుణి భూముల క్రయవిక్రయాల్లో కొంతమంది అధికారులు కాసులకు కక్కుర్తిపడి దళారులతో చేతులు కలపడం అర్హులైన లబ్ధిదారులకు ఇబ్బందులను తెచ్చిపెడుతోంది. ఆదిలాబాద్, మావల, బట్టిసావర్గాం, రాంనగర్, బెల్లూరి, భీంసరి శివారుతోపాటు తలమడుగు, బజార్‌హత్నూర్, ఇచ్చోడ, నేరడిగొండ, బోథ్, ఇంద్రవెల్లి, సిరికొండ మండలాల్లో బినామీ పత్రాలతో భూములను రిజిస్ట్రేషన్లు చేసే దందా హద్దు మీరుతోంది. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూముల లెక్కతీయడంలో ఉన్నతాధికారులు చొరవ చూపడం లేదు. ఆదిలాబాద్ మున్సిపాల్టీ పరిధిలోనే రూ.కోట్ల విలువ చేసే 52 లీజు స్థలాలుంటే, మావల, బట్టిసావర్గాం, కేఆర్కేకాలనీని ఆనుకొని వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి ఉండేది. ఇప్పుడు వాటి లెక్కలపై సమగ్రత కొరవడింది. స్థిరాస్తి వ్యాపారుల భూకబ్జాల దందా శాంతిభద్రతలకు సైతం విఘాతం కలిగిస్తోంది. జిల్లా ఉన్నతాధికారులు చొరవచూపితే తప్ప అక్రమాలు ఆగేలా లేవు. ఆదిలాబాద్‌లో కొత్త తరహా సంస్కృతి పురుడు పోసుకుంటోంది. సిండికేట్‌గా మారిన కొంతమంది స్థిరాస్తి వ్యాపారులు తమకు అడ్డొచ్చిన వారిని భయభ్రాంతులకు గురి చేయడం కోసం ప్రైవేటు సైన్యం ఏర్పాటు చేసుకుంటున్నారు. గతంలో ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ఓ స్థిరాస్తి వ్యాపారిని హత్యచేయడం, ప్రస్తుతం మావల పరిధిలో ఉండే ఓ కౌన్సిలర్ రౌడీ ముఠాతో ఓ వ్యక్తిని కిడ్నాప్ చేయడం, విధి నిర్వహణలో ఉన్న పోలీసులపైనే చేయిచేసుకోవడం అప్పట్లో సంచలనాలకు దారితీశాయి. అప్రమత్తమైన అప్పటి ఎస్పీ ఆ కౌన్సిలర్ సహా స్థిరాస్తి వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవడంతో తిరిగి ప్రశాంతత నెలకొంది. తాజాగా మళ్లీ అలాంటి దందానే తెరపైకి రావడం కలకలం సృష్టిస్తోంది. స్థిరాస్తి వ్యాపారులకు రాజకీయ నాయకుల తోడ్పాటు ఉండటంతో దాడుల ఘటనలు పోలీసు రికార్డులకు ఎక్కడం లేదు. మావల, బట్టిసావర్గాం, నేరడిగొండ, ఇచ్చోడ ప్రాంతాల్లో జరుగుతున్న ఈ దందా జోరుగా సాగుతోంది. ఇటీవల 346 ప్రభుత్వ సర్వే నెంబరులో జరిగిన దాడి ఇలాంటి కోవకు చెందినదే.

# చిన్నారుల కోసం.. బడి గ్రంథాలయం



దండేపల్లి :ఇది దండేపల్లి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రంథాలయం. ఇప్పటి వరకు ఎక్కువగా ఉన్నత పాఠశాలల్లో గ్రంథాలయాలు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వం అందించే పుస్తకాలతో పాటు ఎన్ఎంఎంఎస్ ఉపకార వేతనాలు పొందిన విద్యార్థులకు 'బ్రెడ్' సంస్థ పలు పుస్తకాలతో పాటు బీరువాలు అందజేసింది. ప్రస్తుతం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేయడం వల్ల చిన్నారులకు ప్రయోజనం చేకూరనుంది. ప్రాథమిక స్థాయి నుంచే పిల్లల్లో పఠనాసక్తిని పెంపొందించేందుకు ప్రాథమిక పాఠశాలల్లో గ్రంథాలయాలు (రీడింగ్ కార్నర్స్) ఏర్పాటు చేయనున్నారు. ప్రాథమిక స్థాయిలో అభ్యసన ప్రక్రియలు పెంపొం దించేందుకు ప్రభుత్వం ఇప్పటికే 'తొలిమెట్టు' కార్యక్రమంలో భాగంగా కృత్యాధార బోధన సాగుతోంది. దీంతో పాటు మన ఊరు-మన బడి కింద పాఠశాలల్లో తరగతి గదులు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న నేపథ్యంలో ప్రత్యేక గ్రంథాలయాలు ఏర్పాటు చేయనున్నారు. గ్రంథాలయాల నిర్వహణపై ఇప్పటికే ప్రతీ జిల్లా నుంచి ఒక జిల్లా స్థాయి సెక్టోరియల్ అధికారి, ఇద్దరు ఉపాధ్యాయులకు హైదరాబాద్‌లో శిక్షణ ఇచ్చారు. రోజు ఒక గంట పాటు ప్రత్యేకంగా పుస్తక పఠనంపై కార్యాచరణ రూపొందించనున్నారు. మన ఊరు - మన బడి కింద ఎంపికైన పాఠశాలల్లో ప్రస్తుతం వీటిని ఏర్పాటు చేస్తుండగా తర్వాత మిగతా బడుల్లో వీటిని అందుబాటులోకి తేనున్నారు. ప్రతీ గ్రంథాలయంలో ఆకట్టుకునే బొమ్మలు, కథలతో కూడిన 240 పుస్తకాలను అందుబాటులో ఉంచనున్నారు. బాలసాహిత్యం, పఠనాసక్తిని పెంపొందించే ఈ పుస్తకాలను రోజూ ఉపాధ్యాయులు చదివిస్తారు. వీటి నిర్వహణకు పాఠశాలలో ప్రత్యేక రిజిష్టరు నిర్వహిస్తారు. నేషనల్ బుక్‌ట్రస్టు ద్వారా 120 పుస్తకాలు, స్వచ్ఛంద సంస్థ రూం టు రీడ్ నుంచి మరో 120 పుస్తకాలు పాఠశాలలకు అందజేయనున్నారు.

# పడకేసిన పప్పు యంత్రాలు..!



ఆసిఫాబాద్ :మహిళా సంఘాలను వ్యాపార పరంగా ప్రోత్సహించి ఆర్థికంగా అభివృద్ధి బాట పట్టించాలనే లక్ష్యంతో గతంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో రెండు మండలాల్లో మినీ పప్పు మిల్లులు ఏర్పాటు చేశారు. అధికారుల చొరవతో ప్రారంభంలో రెండేళ్లపాటు సాఫీగా సాగిన వ్యాపారం.. పర్యవేక్షణ కొరవడి తర్వాత పడకేసింది. దీంతో రూ.లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన యంత్రాలు తుప్పుపట్టి పనికిరాకుండా మారాయి. పాతవాటి నిర్వహణను మరిచిన అధికారులు మళ్లీ కొత్తగా జైనూర్‌లో యంత్రం కొనుగోలుచేసి మిల్లు ఏర్పాటుచేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇదే సమయంలో పాతవాటి నిర్వహణపైనా అధికారులు దృష్టి సారిస్తే బాగుంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలో పత్తి, వరి తరువాత ఎక్కువగా సాగయ్యేది కంది పంట. గ్రామీణ ప్రాంత గిరిజన రైతులకు ప్రయోజనం కల్పించడంతో పాటు కందిపప్పు ఉత్పత్తి చేసేలా 2017లో వనబంధు కల్యాణయోజన కింద ఐటీడీఏ ఆధ్వర్యంలో వాంకిడి, తిర్యాణి మండలాల్లో ఒక్కో యంత్రానికి రూ.7.80 లక్షల చొప్పున వెచ్చించి రెండుచోట్ల మినీ దాల్ మిల్లులను ఏర్పాటు చేశారు. మండల సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా సభ్యులు కందులు కొనుగోలు చేసి పప్పు తయారు చేసేవారు. అప్పటి ఐటీడీఏ పీఓ కర్ణన్ ప్రత్యేక చొరవతో గిరిజన సంక్షేమశాఖ పరిధిలోని గురుకులాలు, వసతి గృహాలకు ఈ పప్పును సరఫరా చేసేవారు. విపణిలోనూ విక్రయించేవారు. వాంకిడిలో 2017లో కందులు కొని పప్పుగా మలిచి విక్రయించడంతో ఖర్చులు పోనూ రూ.రెండు లక్షల ఆదాయం వచ్చింది. 2018లో 118 క్వింటాళ్ల కందులు కొని పప్పుగా మార్చి గురుకులాలకు సరఫరా చేసినా.. బకాయిలు రాక నష్టాలతో మూతపడింది. తిర్యాణిలోనూ 2018, 2019లలో కందులు కొనుగోలు చేసి పప్పుగా మార్చి విక్రయించడంతో రూ.2.50 లక్షల వరకు ఆదాయం వచ్చింది. కొన్ని గురుకులాల వార్డెన్లు ఈ పప్పు ఉడకడంలేదంటూ తీసుకోవడం మానేశారు. బయట గుత్తేదారు నుంచి పప్పు సరఫరా అయితే తృణమో ఫలమో వారికి దక్కేది. కానీ మహిళ సంఘాల నుంచి సరఫరా అయితే తమకేమి లాభం? అన్న ఉద్దేశంతో పప్పు తీసుకోవడం మానేశారన్న విమర్శలు అప్పట్లో వినిపించాయి. సుమారు 1.70- 1.80 లక్షల క్వింటాళ్ల కంది దిగుబడి రావొచ్చని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారు. క్వింటా ప్రభుత్వ మద్దతు ధర రూ.6600 ఉంది. విపణిలో నాణ్యతను బట్టి క్వింటా రూ.6600 నుంచి 6800 వరకు కొనుగోలు చేస్తున్నారు. జైనూర్‌లో ఆరు నెలల క్రితం రూ.10 లక్షల ఐడీడీఏ నిధులతో మినీ దాల్ మిల్లు యంత్రాలు కొని బిగించారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**